


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 127 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గురువారం 19 మార్చి 2026 వెల : 1/-రూ ॥
VOLUME :1 ISSUE : 127 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST THU 19 MARCH 2026 PRICE :
Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# నోటు ఇస్తేనే సేవలు..




## తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో అవినీతి దూకుడు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 18:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మున్సిపాలి టీలో అవినీతి వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైస్థాయి నుంచి కిందస్థాయి వరకు "నోటు పట్టు - పని పట్టు" అనే విధానం అమలవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ప్రజలకు అందా ల్సిన సేవలు కూడా లంచాలకే పరిమితమవు తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.లంచం ఇస్తే చకాచకా పని... ఇవ్వకపోతే ఫైల్ మూలనమున్సిపాలిటీలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే- లంచం ఇచ్చిన వారి ఫైళ్లు వేగంగా కదులుతున్నాయి. వారం రోజుల్లోనే సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయి. అగ్ర తాంబూలం ఇచ్చి "పువ్వుల్లో పెట్టినట్టు" గౌరవంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నారని బాధితులు చెబుతున్నారు.అదే లంచం ఇవ్వని వారి ఫైళ్లు కార్యాలయ మూలన పడేసి, నెలలు గడిచినా కదలడం లేదని ఆరోపిస్తున్నారు.

**ఏసీబీ ట్రాప్ భయం... అయినా మారని వ్యవహారం**

ఇటీవల ఏసీబీ నిర్వహిస్తున్న ట్రాప్ కేసులు రాష్ట్రవ్యాప్తంగా అధికారుల్లో కొంత భయం కలిగించినప్పటికీ, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో మాత్రం పరిస్థితి పెద్దగా మారలేదని స్థానికులు చెబుతున్నారు.

లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులు ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రం అదే పాత విధానం కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. "ఎప్పుడు ఏసీబీ ట్రాప్ పడుతుందో" అన్న భయం ఉన్నప్పటికీ, కొందరు అధికారులు దాన్ని లెక్కచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

జవాబుదారీతనం అవసరం

ప్రస్తుతం అధికారులపై సరైన పర్యవేక్షణ లేకపోవడం కొందరు కీ రోల్ లో ఉన్న అధికారుల వల్ల అవినీతి పెరుగుతోందని ప్రజలు అంటున్నారు.

లంచం తీసుకున్నా, ఫైళ్లు క్లియర్ చేయడం లో ఆలస్యం చేసినా చర్యలు లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది.

1. సడెన్ ఏసీబీ ట్రాప్‌లు పెంచాలి (ఏసీబీ)
తరచూ డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి లంచగొండితనంపై కఠిన చర్యలు తీసుకోవాలి.
2. ఆన్‌లైన్ సేవలు తప్పనిసరి చేయాలి
సర్టిఫికెట్లు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా జారీ చేసే విధానం అమలు చేయాలి.
3. టైమ్ బౌండ్ సర్వీసులు
ప్రతి సేవకు గడువు నిర్ణయించి, ఆలస్యం అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.
4. ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం
ప్రజలు సులభంగా ఫిర్యాదు చేసే విధంగా టోల్ ఫ్రీ, ఆన్‌లైన్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి.
5. కఠిన చర్యలు
లంచం నిర్ధారణ అయితే వెంటనే సస్పెన్షన్, డిపార్ట్మెంటల్ విచారణ చేపట్టాలి.

**ప్రజల విజ్ఞప్తి :**
ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ )తక్షణమే తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో ప్రత్యేక దృష్టి సారించి ట్రాప్‌లు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ముగింపు:
"లంచం ఇస్తేనే పని" అనే పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటుందని, ఆ దిశ గా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో అవినీతి నిర్మూలన కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కోర్లేషన్ సర్టిఫికెట్‌కు ఫిక్స్ రేట్లు

**అత్యవసరంగా 24 గంటల్లో కావాలంటే రూ.15,000 - రూ.20,000**
**సాధారణంగా 10- 15 రోజుల్లో కావాలంటే రూ.5,000 - రూ.7,000**
**లంచం లేకుండా ఫైల్ ముందుకు కదలని పరిస్థితి నెలకొంది.**
**మండల రెవెన్యూ కార్యాలయాల్లో కూడా అదే పరిస్థితి**
**మున్సిపాలిటీతో పాటు మండల రెవెన్యూ కార్యాలయాల్లో కూడా లంచం లేకుండా పనులు జరగడం కష్టమైందని బాధితులు వాపోతున్నారు. ప్రతి చిన్న పనికీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అంటున్నారు.**

---

పోలవరం నిర్వాసితుల త్యాగం మరువలేనిది..

## వారిని గుండెల్లో పెట్టుకుంటాం



- పోలవరం నిర్వాసితులకు మూడో విడతగా రూ.226 కోట్ల పరిహారం విడుదల
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రాజెక్టు 6-7 ఏళ్లు ఆలస్యమైందన్న సీఎం చంద్రబాబు
- వారంలో కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లు అందించిన ప్రభుత్వం
- ప్రభుత్వ సాయంతో తమ జీవితాలు బాగుపడ్డాయని నిర్వాసితుల హర్షం

పెన్ పవర్ డెస్క్:పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని, భూములు, ఇళ్లు త్యాగం చేసిన వారిని తమ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని చూసుకుం టుందని సీఎం చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. వారి త్యాగఫలితంగానే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సాకారం అవుతోందని అన్నారు. ఈరోజు తన క్యాంపు కార్యాలయంలో

- మిగతా2లో

---

## లాకప్‌లో నన్ను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేశారు

- తనను 18 రోజులు సెంట్రల్ జైల్లో ఉండేలా చేశారన్న అంబటి
- తన ఇంటిపై దాడి జరుగుతుంటే పోలీసులు అడ్డుకోలేదని మండిపాటు
- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శ



పెన్ పవర్ డెస్క్:సత్తెనపల్లి, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్లలో తనపై నమోదైన అక్రమ కేసుల విషయంలో పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం

- మిగతా2లో

---



## 71 ఎకరాల వక్ఫ్ భూమిపై నారా లోకేశ్ కన్ను పడింది

- పరిశ్రమల పేరుతో వక్ఫ్ భూములు లాక్కునేందుకు జీవో ఇచ్చారన్న అంజాద్ బాషా
- 50 ఏళ్లు దాడిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్న
- ముస్లింల విషయంలో చంద్రబాబుది ద్వంద్వ వైఖరి అని విమర్శ

పెన్ పవర్ డెస్క్:ముస్లింల పట్ల చంద్రబాబుకు ఉన్నది కపట ప్రేమ అని వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా విమర్శించారు. జగన్ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం రూ. 24,304 కోట్లు ఖర్చు చేశారని కొనియాడారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ

- మిగతా2లో

---



## ఢిల్లీలో ఎదురుపడిన సీఎం రేవంత్ రెడ్డి, వైసీపీ నాయకురాలు రోజా

- ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి
- నితిన్ గడ్కరీని కలవడానికి పార్లమెంటుకు వచ్చిన రోజా
- పార్లమెంట్ భవనంలో ఎదురుపడిన రేవంత్ రెడ్డి, రోజా
- షేక్ హ్యాండ్ ఇచ్చి పరస్పరం పలకరింపు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా ఢిల్లీలో ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారు షేక్ హ్యాండ్ ఇచ్చుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో

- మిగతా2లో

---

# సౌదీ, ఖతార్, యూఏఈలోని చమురు, గ్యాస్ కేంద్రాలపై కొన్నిగంటల్లో దాడులు చేస్తాం

- ఇరాన్‌లోని అతిపెద్ద గ్యాస్ ఫీల్డ్ అయిన సౌత్ ఫార్స్ మౌలిక సదుపాయాలపై దాడి
- దీనికి ఇజ్రాయెల్, అమెరికా కారణమని ఇరాన్ ఆరోపణ
- ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్
- పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరికలు జారీ

పెన్ పవర్ డెస్క్:సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ లోని చమురు, గ్యాస్ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. తమ ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులకు ప్రతికారం తీర్చుకుం టామని తెలిపింది. గల్ఫ్ దేశాల్లోని తమ కేంద్రాల నుంచి అమెరికా తమపై దాడులు చేస్తుండటంతో, పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఆ దేశానికి చెందిన టెహ్రాన్ టైమ్స్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది.

- మిగతా2లో



---



## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలపై అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన

- పార్లమెంటులో లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన అశ్వినీ వైష్ణవ్
- జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయినట్లు వెల్లడి
- జోన్ ప్రధాన కార్యాలయం భవనం పునాది పనులు పూర్తయ్యాయన్న కేంద్రమంత్రి

పెన్ పవర్ డెస్క్:రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌పై ఎంపీలు అడిగిన ప్రశ్నకు, ఆయన పార్లమెంటులో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

- మిగతా2లో

---



## బాబాయ్‌ని చంపిన అబ్బాయిలకు జైలు ఖాయం

- వివేకా హత్య కేసులో దోషులను కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్‌తోనే అవినాశ్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారని విమర్శ
- కడప సీటు కోసమే హత్య జరిగిందన్న షర్మిల వాంగ్మూలంపై జగన్ మౌనాన్ని ప్రశ్నించిన అనురాధ
- దోషులను కాపాడేందుకు వివేకా వ్యక్తిత్వాన్ని కించపరచడం దారుణమని వ్యాఖ్య
- బాబాయ్‌ని చంపిన వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరిక

- మిగతా2లో

---




80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో

## భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'

- గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకున్న 'జగ్ లాడ్కీ'
- పుజైరాలోని పోర్టులో లోడ్ అయిన 'జగ్ లాడ్కీ'
- పుజైరాలో టెర్మినల్‌పై ఇరాన్ దాడి సమయంలో చమురు నింపుకుంటున్న 'జగ్ లాడ్కీ'

పెన్ పవర్ డెస్క్:భారత జెండా కలిగిన 'జగ్ లాడ్కి' అనే ముడి చమురు నౌక బుధవారం గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి వచ్చిన ఈ నౌకలో 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకను పుజైరా పోర్టులో లోడ్ చేశారు. 'జగ్ లాడ్కి' మొత్తం

- మిగతా2లో




## పంచాంగం ప్రాధాన్యత

"కాల సృజతి భూతాని, కాలస్సంహరతే ప్రజా: కాలము చరాచర సృష్టికి, సృష్టి అంతానికి మూలాధారం. అందుకే కాలాన్ని దైవంగా భావిస్తారు. అలాంటి కాలాన్ని గురించి తెలుసుకు నేందుకు ఉపయోగపడే సాధనమే పంచాంగము. పంచాంగము అనగా పంచ+అంగము. కాలము యొక్క ప్రధాన అంగాలైన, విభాగాలైన తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అనే అయిదు అంగముల గురించి తెలుపుతుంది, కనుకనే పంచాంగము అని నమాంకితయైంది. మనం ప్రస్తుతం వాడుతున్న క్యాలెండర్ తేదీలు, మాసాలు, సంవత్సరాలను సూచిస్తుంది. ఋగ్వేదంలో నక్షత్ర ప్రస్తావన ఉంది. పంచాంగం గ్రహ గణితానికి మూలమైన, సూర్య సిద్ధాంతం 10వ శతాబ్దంకు ముందు పేర్కొన బడింది. విక్రమ శకాన్ని ఉత్తర, పశ్చిమ భారతావనిలో, నేపాల్ లో అనుసరిస్తారు. అలాగే శాలి వాహన శకమును దక్షిణ భారత దేశంలో, మహారాష్ట్ర, గోవా, ప్రాంతాలలో ఆచరిస్తారు. పూర్ణిమతో మొదలయ్యే నెలను పూర్ణిమాంత మాసమని, అమావాస్యతో పూర్తయ్యే మాసాన్ని అమాంత మాసమని అంటారు. మన దేశంలో అధిక ప్రదేశాలలో పూర్ణిమాంత మాసం వాడుకలో ఉంది. మనం అనుసరిస్తున్న కాలం ఆరు భాగాలుగా విభజితమైంది. సంవత్సరం, ఆయనము, ఋతువు, మాసం, పక్షం, దినం.ఇక వివిధ సంవత్సరాలను పరిశీలిస్తే....(1). చంద్రుని గమనం ఆధారంగా చైత్ర శుక్ల పాడ్యమి మొదలుకొని ఫాల్గుణ కృష్ణ అమావాస్య వరకు గల కాలాన్ని చాంద్రమాన సంవత్సరం అంటారు. (2). సూర్యుడు మేష రాశిలో ప్రవేశించి మీన రాశి వరకు సంచరించే కాల ప్రమాణాన్ని సౌరమాన సంవత్సరం అంటారు. (3). 30 రోజులకు ఒక నెల చొప్పున 360 రోజులతో పన్నెండు మాసాలు కలిగి ఉండేది సావన మాస సంవత్సరం. (4). అశ్విని నుండి రేవతి వరకు కలిగిన, నక్షత్రాల మీదుగా చంద్రుడు సంచారం చేసే కాలాన్ని ఒక నెలగా, ఇలా పన్నెండు నెలలు అంటే 324 రోజులు కలిగిన కాలం నాక్షత్ర మాన సంవత్సరం.(5). గురువు ఒక రాశిలో ప్రవేశించి ఆ రాశిలో ఉండే కాలానుగుణ్యాన్ని బార్హస్పత్యమాన సంవత్సరం అంటారు. ఇక ఆయనాల విషయానికి వస్తే, ప్రతి సంవత్సరం ఉత్తర, దక్షిణాయనాలు రెండు ఉంటాయి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన దినం నుండి కర్కాటకం లో ప్రవేశించే వరకు ఉత్తరాయణం, తిరిగి మకరంలో ప్రవేశించే వరకు దక్షిణాయనం. ప్రతి రెండు మాసాలకు కలిపి ఒక ఋతువు. సంవత్సరానికి ఆరు ఋతువులు. చాంద్ర మానం ప్రకారం శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఒక మాసం. అవి సంవత్సరానికి పన్నెండు ఉంటాయి. మాసానికి శుక్ల, కృష్ణ రెండుపక్షాలు. దినం అనగా సూర్యోదయం నుండి మొదలై తిరిగి సూర్యోదయంతో ముగిసేది. గ్రహాల పేర్లు ఆధారంగా దినాలకు పేర్ల నిర్ణయాలు జరిగాయి. గణనకు సంబంధించి, అవసరమైన సిద్ధాంత భాగం, ఖగోళ విజ్ఞానం పై ఆధారపడి ఉంటుంది. ఇదే పంచాంగ గణనకు మూలాధారం. గణనకు సంబంధించిన అంశాలను వివరించేవి సిద్ధాంత గ్రంథాలు. సూర్య: పితామహో వ్యాస: వసిష్ఠోత్రి పరాశర: కాశ్యపో నారదో గర్గ: మరీచిర్మనురంగిరా: లోమశ: పౌలిశశ్చైవ చ్యవనో యవనో భృగు: శైనకోష్టాదశ హ్యేతే జ్యోతిష శాస్త్ర ప్రవర్తకా: అని మన ప్రాచీన జ్యోతిష సిద్ధాంత కారుల గురించి శ్లోకాధారం. తర్వాతి కాలంలో, భాస్కరాచార్యుడు, వరాహమిహిరుడు, బ్రహ్మ గుప్తుడు, ఆర్యభట్టు తదితర సిద్ధాంత గ్రంథ కర్తలు ఎందరో ఉన్నారు. వరాహ మిహిరుడు తదితరులు పంచాంగ రూపంలో రాయడానికి అవసరమైన, విధానాలను రూపొందించారు. వాటిని తంత్ర గ్రంథాలు అంటారు. గణేశ దైవజ్ఞాది పండితులు కరణ గ్రంథాలను రచించారు. పంచాంగ గణన సులభం చేశారు. ప్రస్తుత కాలంలో, గ్రహలాఘవం, గణకానందం, నర కంఠీరవం, తిథి రత్నావళి, తిథి చంద్రిక తదితరాలు అందుబాటులో ఉన్నాయి.

మానవుడు దైనందిన జీవితంలో ఎన్నో రకాల పనులు చేస్తూ ఉంటాడు. అవి ఎలాంటి ఆటంకాలు లేకుండా, సత్ఫలితాలు పొందడానికి, విజయవంతంగా పూర్తి కావడానికి ఉచిత సమయంలో, ప్రారంభించడం అవసరం. కాల ప్రవాహంలో ఎలాంటి సమయం, సదరు వ్యక్తికి అనుకూల లేదా వ్యతిరేక ఫలితాలను ఇస్తుందో, తెలుసు కోడానికి పంచాంగం ఉప యుక్తమవుతుంది. ప్రధానంగా భారత దేశంలో, ప్రతి శుభ, అశుభ కార్యక్రమానికి పంచాంగం ద్వారా ముహూర్తాన్ని లెక్కించి, దానిని ఆచరించడం అనాదిగా వస్తున్న ఆచరణ. పంచాంగాన్ని విశ్వసించే మానవుడు, జన్మించింది మొదలు మరణించే వరకు, ప్రతి కార్యక్రమంలో పంచాంగాన్ని అనుసరిస్తున్నాడు. ఒకనాడు యజ్ఞ, యాగాది క్రతువులకు, సాంప్రదాయ సత్కర్మలకు ముహూర్తాలు నిర్ణయిం ప బడగా, నేడు బారసాల, కేశఖండనం, వివాహం, నామకరణం,గృహాది నిర్మాణ ప్రారంభాలు, ప్రవేశాలు, వ్రతాలు, పూజలు, ఒక్కటేమిటి అన్నింటికీ, హైందవ జీవన విధానంలో పంచాంగానికి విడదీయలేని, సంబంధం అనుబంధం ఉంది.

# బాబాయ్‌ని చంపిన అబ్బాయిలకు జైలు ఖాయం

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులను కాపాడేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన బృందం చేస్తున్న ప్రయత్నాలను చూసి రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "బాబాయ్‌ని అత్యంత పాశవికంగా చంపేసిన అబ్బాయిలకు త్వరలోనే జైలు శిక్ష పడుతుంది" అని ఆమె జోస్యం చెప్పారు. ఇవాళ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్ మొత్తం తాడేపల్లి ప్యాలెస్ రాసిన స్క్రిప్ట్ ప్రకారమే సాగిందని అనురాధ విమర్శించారు. "కడప ఎంపీ సీటు కోసమే వివేకా హత్య జరిగిందని జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. దీనిపై జగన్ గానీ, అవినాశ్ గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? న్యాయం కోసం పోరాడుతున్న సునీతమ్మపై కుట్రలు చేయడం సిగ్గుచేటు" అని మండిపడ్డారు.హత్య జరిగిన రోజు చోటుచేసుకున్న పరిణామాలను అనురాధ గుర్తుచేశారు. "ఆ రోజు సాక్షి ఛానల్‌లో రెండు గంటలకోసారి వార్త మార్చారు. గుండెపోటుతో మొదలుపెట్టి, చివరకు హత్య అని తేల్చారు. ఇదంతా జగన్ డైరెక్షన్‌లోనే జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకే హత్య విషయం జగన్‌కు తెలిసినా, ఆయన నింపాదిగా 8 గంటల పాటు కారులో ప్రయాణించారు. ఆ ప్రయాణ సమయంలోనే 'రక్తం తుడిచేయండి, కుట్లు వేయండి' అని ఫోన్‌లో ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా?" అని ఆమె నిలదీశారు. ప్రతిపక్ష నేతగా సీబీఐ విచారణ కోరిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక వద్దనడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. సీబీఐ అరెస్టు నుంచి తప్పించుకోవడానికి అవినాశ్ రెడ్డి కర్నూలు ఆసుపత్రిలో దాక్కోవడాన్ని
రాష్ట్ర ప్రజలు చూశారని అనురాధ పేర్కొన్నారు. కేసును నీరుగార్చేందుకు స్వయంగా జగనే, చనిపోయిన వివేకానంద రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం అత్యంత దారుణమని అన్నారు. "అవినాశ్ రెడ్డి చెప్పినట్టు ఇది 'మర్డర్ ఫర్ గెయిన్' కాదు, ఇది 'మర్డర్ ఫర్ వైసీపీ
పొలిటికల్ గెయిన్'. వైసీపీ రాజకీయ లబ్ధి కోసమే ఈ హత్య జరిగింది" అని ఆమె విమర్శించారు. ఎన్ని కుట్రలు పన్నినా సునీతకు న్యాయం జరిగి తీరుతుందని, హత్య వెనుక సూత్రధారులు, సాక్ష్యాలు తారుమారు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని అనురాధ హెచ్చరించారు.

### పోలవరం నిర్వాసితుల త్యాగం మరువలేనిది..

# వారిని గుండెల్లో పెట్టుకుంటాం

- మొదటి పేజి తరువాయి

పోలవరం నిర్వాసితులతో సమావేశమైన సీఎం, భూసేకరణ, పునరావాస ప్యాకేజీ కింద మూడో విడతగా రూ.226.61 కోట్ల చెక్కును వారికి అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ మొత్తాన్ని నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన డయాఫ్రం వాల్ పనులు వారం రోజుల్లో పూర్తి కానున్నాయని ఆయన ప్రకటించారు.

**21 నెలల్లో రూ.1943 కోట్ల పరిహారం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులకు అండగా నిలుస్తోందని, గత 21 నెలల్లో మూడు విడతల్లో పరిహారం అందించామని సీఎం వివరించారు. 2025 జనవరిలో సంక్రాంతి కానుకగా తొలి విడత రూ.800 కోట్లు, గత ఏడాది దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లు, తాజాగా ఉగాది సందర్భంగా మూడో విడతగా రూ.226.6 కోట్లు జమ చేశామని తెలిపారు. ఈ 21 నెలల కాలంలో మొత్తంగా 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లు చెల్లించినట్లు స్పష్టం చేశారు. నిర్వాసితుల సంక్షేమం కోసమే రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

**గత పాలకుల వల్లే ప్రాజెక్టు ఆలస్యం**

గత పాలకుల నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్లే డయాఫ్రం వాల్ తీవ్రంగా దెబ్బతిన్నదని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు నిపుణులతో అధ్యయనం చేయించి, సుమారు రూ.1000 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ చేతగానితనం వల్లే పోలవరం ప్రాజెక్టు 6-7 ఏళ్లు ఆలస్యమైందని, కాంట్రాక్టర్లను మార్చకుండా ఉంటే ఇప్పటికే పూర్తయ్యేదని విమర్శించారు. వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నాటి పాలకులు పట్టించుకోలేదని, ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదన్న అహంకారంతో వ్యవహరించారని మండిపడ్డారు.

**నిర్మాణ పనులు, పునరావాసం వేగవంతం**

వచ్చే ఏడాది ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, రాష్ట్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందని, పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా 75 పునరావాస కాలనీలు నిర్మిస్తుండగా, ఇప్పటికే 26 పూర్తి అయ్యాయని, మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. 2027 ఏప్రిల్ నాటికి నిర్వాసితులందరికీ పక్కా ఇళ్లతో పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు, ఇంటి జాగా కోసం ఇచ్చే పరిహారాన్ని రూ.2 లక్షలకు పెంచామని తెలిపారు. నిర్వాసిత యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తామని కూడా సీఎం హామీ ఇచ్చారు.

ప్రభుత్వం అందిస్తున్న పరిహారంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతున్నాయని నిర్వాసితులు ముఖ్యమంత్రికి వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే తమకు న్యాయం జరిగిందని, తమ ఖాతాల్లోకి డబ్బులు వస్తున్నాయని చెబుతూ పలువురు మహిళలు భావోద్వేగానికి గురయ్యారు. చంద్రబాబే కలకాలం సీఎంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, ఆర్ అండ్ ఆర్ అధికారులు పాల్గొన్నారు.

# లాకప్‌లో నన్ను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేశారు

- మొదటి పేజి తరువాయి

ఉన్నప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లతో తనను 18 రోజుల పాటు సెంట్రల్ జైల్లో ఉంచేలా పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారని మండిపడ్డారు. ఇది సుప్రీంకోర్టు గత తీర్పులకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేశ్ చెబితేనే తనను కోర్టులో ప్రవేశ పెట్టారని మండిపడ్డారు.

తనను లాకప్‌లో ఉంచిన సమయంలో పోలీసులు శారీరక, మానసిక హింసకు గురిచేశారని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని అంబటి అన్నారు. తన నివాసం, వాహనాల మీద ఏడు గంటల పాటు దాడి జరుగుతుంటే పోలీసులు అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహించారని, కానీ దాడి చేసిన వారికి మాత్రం వెంటనే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది కేవలం పవన్ కల్యాణ్ కి మాత్రమే పరిమితమైందని... సామాన్య ప్రజలకు, ప్రతిపక్షాలకు ఇది 'ఆటవిక పాలన'గా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసు వ్యవస్థను మేనేజ్ చేస్తే ఏమైనా చేయొచ్చనే అరాచక వాతావరణం నెలకొందని అంబటి దుయ్యబట్టారు. న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, ఎంతదూరమైనా వెళ్లి పోరాడతానని స్పష్టం చేశారు.


# అతడు బలహీనుడు, వెళ్లిపోవడం మంచిదే!..

# కౌంటర్ టెర్రరిజం చీఫ్ రాజీనామాపై ట్రంప్ వ్యాఖ్యలు

### జో కెంట్ రాజీనామాపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

### భద్రతా వ్యవహారాల్లో కెంట్ విఫలమయ్యారని ఆరోపణ

### ఇరాన్ విధానాలపై అమెరికా ప్రభుత్వంలో తీవ్ర విభేదాలు



'అతడొక బలహీనుడు, యుద్ధ వ్యూహాల విషయంలో పనికిరాడు! అలాంటి వ్యక్తి వైదొలగడం దేశానికి మంచిదే!" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తన ప్రభుత్వంలో అత్యంత కీలకమైన కౌంటర్ టెర్రరిజం చీఫ్ జో కెంట్ రాజీనామాపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ తీవ్ర వ్యాఖ్యలతో అమెరికా ప్రభుత్వంలో ఇరాన్ విధానాలపై నెలకొన్న అంతర్గత పోరు ఒక్కసారిగా బట్టబయలైంది.పశ్చిమాసియాలో ఇరాన్‌తో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ట్రంప్ సర్కార్ అనుసరిస్తున్న దూకుడు విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ జో కెంట్ తన పదవికి రాజీనామా సమర్పించారు. ఇరాన్‌పై దాడులు, ఆ దాడుల్లో అమాయక పౌరుల మరణాలు, ప్రాంతీయ అస్థిరత వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు వైట్‌హౌస్ వర్గాల కథనం. వ్యూహాత్మక విభేదాలు తారస్థాయికి చేరడంతోనే ఆయన ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

**ట్రంప్ నిప్పులు..**

ఒక కీలక అధికారి రాజీనామాపై సంయమనం పాటించాల్సింది పోయి, ట్రంప్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "జో కెంట్ రాజీనామాను నేను స్వాగతిస్తున్నాను. దేశ భద్రత విషయంలో మెతక వైఖరి అవలంబించే వారికి నా ప్రభుత్వంలో స్థానం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకునే ధైర్యశాలురే నాకు కావాలి. కెంట్ వంటి వారు ఇక్కడ సరిపోరు. అతడు వెళ్లిపోవడం చాలా మంచిదైంది" అని ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. సొంత అధికారిపై అధ్యక్షుడే ఈ స్థాయిలో విమర్శలు చేయడం అమెరికా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

**బయటపడ్డ భిన్నాభిప్రాయాలు..**

ఈ రాజీనామా, ఆ తర్వాత ట్రంప్ వ్యాఖ్యలతో ఇరాన్ విషయంలో వైట్‌హౌస్‌కు, భద్రతా, నిఘా వర్గాలకు మధ్య తీవ్రమైన అగాధం ఏర్పడినట్లు స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయి వాస్తవాలను, భవిష్యత్ పర్యవసానాలను భద్రతా అధికారులు వివరిస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం దూకుడుగా ముందుకు వెళ్లాలని ట్రంప్ యంత్రాంగం భావిస్తోందనడానికి ఈ ఘటనే నిదర్శనం. అయితే, తన దూకుడు తగ్గించే ప్రసక్తే లేదని, ఇరాన్‌కు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఈ పరిణామం అమెరికా అంతర్గత రాజకీయాల్లోనే కాకుండా, మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఢిల్లీలో ఎదురుపడిన సీఎం రేవంత్ రెడ్డి, వైసీపీ నాయకురాలు రోజా

- మొదటి పేజి తరువాయి

ఉన్న విషయం తెలిసిందే. అదే సమయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసేందుకు రోజా పార్లమెంటు భవనానికి వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురు తారసపడ్డారు.రోజాను పలకరించిన రేవంత్ రెడ్డి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రేవంత్ రెడ్డితో వెంట ఉన్న నాయకులు ఏదో ప్రశ్నించగా, తాను పని మీద వచ్చానని ఆమె సమాధానం చెప్పారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని రోజా పలకరించారు.

# 71 ఎకరాల వక్ఫ్ భూమిపై నారా లోకేశ్ కన్ను పడింది

- మొదటి పేజి తరువాయి

వేతనం ఇస్తామని జగన్ హామీ ఇచ్చారని... చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ఇచ్చారని తెలిపారు. 50 ఏళ్లు దాటిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈద్గాలు, ఖబరిస్థాన్ లకు భూములు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.

చినకాకాని వద్ద ఉన్న 71 ఎకరాల వక్ఫ్ భూమిపై మంత్రి నారా లోకేశ్ కన్ను పడిందని, పరిశ్రమల పేరుతో ఆ భూములను లాక్కునేందుకు జీవో ఇచ్చారని ఆరోపించారు. రాజధానిలో వేల ఎకరాలు ఉండగా వక్ఫ్ భూములే ఎందుకు కావాలని ప్రశ్నించారు. 1870 మంది హజ్ యాత్రకు వెళ్తే కేవలం 72 మందికే చంద్రబాబు ఆర్థిక సాయం చేశారని... ఈ ఏడాది వెళ్తున్న 2005 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున సాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ముస్లింల విషయంలో చంద్రబాబు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని విమర్శించారు.

### విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలపై

# అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి

జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయినట్లు వెల్లడించారు. జోన్ ప్రధాన కార్యాలయం భవనం పునాది పనులు పూర్తయినట్లు తెలిపారు. అలాగే, ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వే లైన్‌కు రూ.2,047 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని అన్నారు.

## సౌదీ, ఖతార్, యూఏఈలోని చమురు, గ్యాస్ కేంద్రాలపై కొన్నిగంటల్లో దాడులు చేస్తాం

- మొదటి పేజి తరువాయి

పొరుగున ఉన్న దేశాల్లోని చమురు, గ్యాస్ కేంద్రాలపై మరికొన్ని గంటల్లో దాడులు చేయనున్నట్లు తెలిపింది. ఇరాన్‌లోని అతిపెద్ద గ్యాస్ ఫీల్డ్ అయిన సౌత్ ఫార్స్ మౌలిక సదుపాయాలపై దాడి జరిగింది. దీనికి ఇజ్రాయెల్, అమెరికా కారణమని ఇరాన్ ఆరోపించింది. అలాగే ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల్లో ఇరాన్ నిఘా వ్యవహారాల మంత్రి ఇస్మాయిల్, సీనియర్ భద్రతా అధికారి అలీ లారిజానీ, బసీజ్ ఫోర్స్ అధిపతి జనరల్ గులాం రెజా సొల్మనీ మృతి చెందారు. తమ దేశానికి చెందిన కీలక నాయకులు మృతి చెందడంతో ఇరాన్ తీవ్ర హెచ్చరికలు చేస్తోంది.

# 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'

- మొదటి పేజి తరువాయి

పొడవు 274.19 మీటర్లు, వెడల్పు 50.04 మీటర్లుగా ఉంది.ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ఆందోళనలు కొనసాగుతున్నాయి. అయితే మనవద్ద ఇంధన నిల్వలు ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది.మార్చి 14న ఫుజైరాలోని ఆయిల్ టెర్మినల్‌పై ఇరాన్ దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. 'జగ్ లాడ్కి' అదే సమయంలో అక్కడ ఇంధనం నింపుకుంటోంది. ఇంధనం నింపుకున్న అనంతరం ఈ నౌక అక్కడి నుంచి బయలుదేరి సురక్షితంగా భారత్ చేరుకుంది. ముర్బన్ క్రూడ్‌తో నిండిన ఈ నౌక మూడు రోజుల ప్రయాణం అనంతరం గుజరాత్ తీరానికి చేరుకుంది.

ఇప్పటికే శివాలిక్, నందాదేవి నౌకలు హర్మూజ్ జలసంధిని గుండా ప్రయాణించి సురక్షితంగా భారత్ చేరుకున్నాయి. ఈ నౌకలు ఎల్పీజీ గ్యాస్‌ను తీసుకువచ్చాయి. సముద్రమార్గంలో జరిగే చమురు రవాణాలో ఐదవ వంతు హర్మూజ్ జలసంధి ద్వారా ఉంటుంది.

# పామ్ ఆయిల్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు



**కాజులూరు, పెన్ పవర్, మార్చి 18:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ సాగు ప్రోత్సాహానికి కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు అధ్యక్షతన,ఉద్యాన అధికారి కె. శైలజ ఆధ్వర్యంలో జరిగింది. సదస్సులో పామ్ ఆయిల్ సాగు విధానాలు, లాభదాయ కత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు గురించి రైతులకు వివరించారు.సర్వేసాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సూపర్వైజర్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ పామ్ ఆయిల్ సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న రైతులకు సాగు పద్ధతులు, సంరక్షణపై సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో రైతులు దాట్ల వీర వెంకట సత్యనారాయణ రాజు, తొగరు వీరబాబు, పోలిశెట్టి గోవింద్, నామా కుమార్ స్వామి, బూరెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## వాడపల్లి క్షేత్రంలో నాలుగవ రోజు అధ్యయనోత్సవాలు

### గరుడ, సింహ, హంస వాహనాలపై స్వామివారి దివ్య విహారం





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 18:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు నాలుగవ రోజు ఘనంగా కొనసాగాయి. ఉదయం తీర్థ బిందె నదీజలాల సేకరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి లక్ష్మి హోమం నిర్వహించారు.
నిత్యసేవల్లో భాగంగా దివ్యప్రబంధ పారాయణం భక్తిశ్రద్ధలతో సాగింది. సాయంత్రం గ్రామోత్సవంలో భాగంగా పల్లకీ సేవతో పాటు గరుడ, సింహ, హంస వాహనాలపై స్వామివారు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు స్వామివారి వాహన సేవలో పాల్గొన్నారు. ఈ వైభవోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.
ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు సారథ్యంలో కార్యక్రమాలు నిర్వహించగా, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## కత్తిపూడి నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో
## ముద్రగడ గిరిబాబు ప్రత్యేక పూజలు.





**కిర్లంపూడి/ప్రత్తిపాడు, మార్చి 18:**శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో వేంచేసియున్న ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ముద్రగడ గిరిబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొత్త అమావాస్య, జాతర సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముద్రగడ గిరిబాబు అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అని అమ్మవారిని కోరుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు గిరిబాబును శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు గిరిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఉగాది పచ్చడి



**కాత్రేనికోన పెన్ పవర్ మార్చి 18:**

ఉగాది పచ్చడి జీవితంలో జరిగే వివిధ
అనుభవాలకు ప్రతీక ఒక్కొక్క పదార్థం
ఒక్కొక్క భావానికి అనుభవానికి ప్రతీక
ఆరురుచుల మేళవింపు
జీవితానికొక సరికొత్త సింగారింపు
మాటల్లో తీపిని కలిపి
మనసులను గెలుపు తీరాలు ఎక్కించాలి.
పులుపులా సమతుల్యం పాటించి
ఎదుటవారి హృదయంలో
చక్కనైన వ్యక్తిత్వ భావనై ఊరిపోవాలి.
జీవితం కారమై ఘాటైనప్పుడు
నిజాయితీతో ముందుకు అడుగేస్తూ
వగరుగా ఎదురైన ప్రతీ అనుభవానికి
ఎదురు నిలబడి కొత్త ప్రయాణానికి
శ్రీకారమవ్వాలి.
చేదు పరిస్థితులు ఎదురుపడితే
తప్పించుకు తిరగక
ఉప్పులా నడవడికను సరిచేసుకుంటూ
మార్పులు ఆహ్వానించకపోతే.
జీవితమనే వంటకం
కంటికి ఇంపైనా రుచికి చప్పనే
ఆరురుచుల సమన్వయమే అందమైన
ఆరోగ్యమయం..

## అంగరంగ వైభవంగా కిర్లంపూడి శ్రీనుకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం





-భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయం.

**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 18:** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారుజాము వరకు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక ఏర్పాటు చేసారు.జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయానికి భారీగా భక్తులు తరలి రావడంతో అమ్మవారి ఆలయం భక్తులతో కటకటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు.

కొత్త అమావాస్య అమ్మవారి
జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మాజీ మంత్రి, రాష్ట్ర వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి అమ్మవారి ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో కిర్లంపూడి వెలుగు కార్యాలయం నుండి ఏనుగు వీధి సెంటర్ వరకు ప్రధాన ఆర్ అండ్ బి రహదారి భక్తులతో కటికిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు కిర్లంపూడి అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు విజయ దంపతుల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్



సమస్య తలెత్తకుండా కిర్లంపూడి ఎస్సై, జి సతీష్ చర్యలు తీసుకున్నారు.

## వైయస్ జగన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎంపి అనురాధ



**అల్లవరం,పెన్ పవర్, మార్చి 18:**తాడేపల్లిలో వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి,ఉగాది శు భాకాంక్షలు తెలియజేసిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని అన్నారు అని అనురాధ తెలిపారు


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి





## ఉగాది వేళ వాడపల్లి క్షేత్రంలో
## వైభవంగా అలంకరణ

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 18:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం విశేషంగా అలంకరణలు నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలు, పళ్లతో అద్భుతంగా తీర్చిదిద్దారు.తెలుగు సంవత్సరాది సందర్భంగా గురువారం తెల్లవారుజామున నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారని భావించి ఆలయ అధికారులు ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ప్రత్యేక పూజలు, అర్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, ప్రసాదాల పంపిణీ వంటి సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేశారు. ఉచిత దర్శనంతో భక్తులు సులభంగా స్వామివారి దర్శనం పొందేలా చర్యలు తీసుకున్నారు.



## దాడి రాజా ఆధ్వర్యంలో నుకాలమ్మ తల్లి ఆలయం వద్ద మజ్జిగ పంపిణీ.



**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 18:** మండల కేంద్రంమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని కిర్లంపూడి గ్రామానికి చెందిన దాడి రాజగోపాల్ (రాజా ) ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పెంటకోట నాగబాబు మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద భక్తుల దాహార్తిని తీర్చేందుకు మూడు రోజులు పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చిన దాడి రాజగోపాల్ ను పెంటకోట నాగబాబు అభినందించారు. ఈ సందర్భంగా దాడి రాజగోపాల్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఆలయ వద్ద మూడు రోజులు పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడమే కాకుండా,ముందు ముందు పలు సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి గజమాల అలంకరించారు.ఈ కార్యక్రమంలో మళ్ల నాగు యల్లపు నానాజీ,పెంటకోట శ్రీరాములు,శరకణం సంతోష్,శరకణం తాతాజీ దాడి పెదబుజ్జి, దొడ్డి వీరబాబు, బుద్ధ శ్రీను,బుద్ధ వెంకన్న మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నుకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి.

* మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం.



**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 18:** శ్రీ నూకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని మాజీ మంత్రి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంతోపాటు, ఆయన కుమారుడు,ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు.అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి,వైసిపి రాష్ట్ర పొలిటికల్ అడ్వజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం,ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన శ్రీ కిర్లంపూడి నూకాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చిన ముద్రగడ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి





**దేవరపల్లిలో రూ.12 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణం**

**రావులపాలెం, పెన్ పవర్ మార్చి 18:**రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం

రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' పథకం రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపశమనంకలిగిస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మూడు విడతలుగా ఒక్కో రైతు ఖాతాలో రూ.20,000 జమ చేసినట్లు తెలిపారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు నీటి భద్రత, అగ్రిటెక్, డిమాండ్ ఆధారిత పంటల సాగుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని పేర్కొన్నారు.

దేవరపల్లిలో అరటి ఆధారిత ఉత్పత్తుల తయారీ కేంద్రంతో పాటు రూ.12 కోట్ల వ్యయంతో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక యంత్ర పరికరాలు రాయితీపై అందిస్తున్నామని తెలిపారు.

## నవోదయ ప్రవేశ పరీక్షల్లో అఖిల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

-విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించిన స్కూల్ కస్పాండెంట్ ఇనకోటి గంగాధర్.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, మార్చి 18**:జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో అఖిల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. చెవల ప్రమోద్, మిస్త్రీ వి.ఎస్.ఎల్ కావ్యశ్రీలు నవోదయకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అఖిల్ స్కూల్లో ప్రత్యేకంగా అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాల అధినేత ఇనకోటి గంగాధర్ ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా

ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఎలాంటి పోటీ పరీక్షలలోనైనా విజయం సాధించగలరని తెలిపారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కలిసి వచ్చిన ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో అఖిల్ స్కూల్ నుంచి మరిన్ని విద్యార్థులు నవోదయ, సైనిక్, రెసిడెన్షియల్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మాట్లాడుతూ, తమ గురువుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు.భవిష్యత్తులో ఇంకా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ విజయం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.


## ఉగాది సందర్భంగా పేదలకు నూతన వస్త్రాల పంపిణీ



**ఆత్రేయపురం పెన్ పవర్, మార్చి 18:**ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కీర్తిశేషులు డాక్టర్ చింతా సూర్యచంద్రరావు జ్ఞాపకార్థం శ్యామ్ జాదు ఇంటి వద్ద బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వృద్ధులకు అనాధలకు వస్త్రాలు బహుకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ సూర్యచంద్రరావు చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కుడిపూడి పట్టాభి, సతీష్ రాజు, మద్దూరు సుబ్బారావు, రవిచంద్ర, పెండెం వెంకన్న, మెర్ల నాగేశ్వరరావు, గుడెల్ల నాగేంద్రగౌడ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ముగిసిన ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కార్యక్రమం




**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 18:**గండేపల్లి మండలం, సూరంపాలెం లోని ఆదిత్య యూనివర్సిటీలో ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లర్నింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "క్వాంటం కంప్యూటింగ్ పరిచయం: అల్గోరిథమ్స్ క్విస్కిట్" అనే ఆధునిక అంశంపై ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం గేట్లు, క్వాంటం ఎంటాంగిల్‌మెంట్, మల్టీ-క్విట్ సిస్టమ్స్ & క్వాంటం అల్గోరిదమ్స్‌లో మౌలికాలు, అప్లికేషన్స్ పాత్రపై విపులమైన వివరణ అందించారు.

విద్యార్థులు మరియు పరిశ్రమ నిపుణులు క్వాంటం కంప్యూటింగ్ రంగంలో జరుగుతున్న తాజా పరిణామాలను అవగాహన చేసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని పేర్కొన్నారు. ఈ కోర్సు ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి 7:30 గంటల వరకు నిర్వహించండం జరిగిందని తెలిపారు.

2ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా డా. కె. వెంకటేశ్వర రావు వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజినీరింగ్ అండ్ సైన్సెస్) డా. ఏ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, అదిత్య లెర్నింగ్ అకాడమీ కోఆర్డినేటర్ డా.ఐ. వీరాంజనేయులు, ఏఐఎంఎల్ హెడ్ డా. ఎం.వెంకటేశ్, అదిత్య లెర్నింగ్ అకాడమీ సభ్యుడు డాక్టర్ ఎన్. రాజేష్, వివిధ విభాగాల విభాగాధిపతులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి హోటళ్లపై విజిలెన్స్ దాడులు






**గ్యాస్ బండల స్వాధీనం**

**యజమానులపై 6 ఏ కేసు నమోదు**

**గండేపల్లి, పెన్ పవర్, మార్చి 18:**16 నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి మండలం మురారి, గండేపల్లి, తాళ్లూరు తదితర ప్రదేశాల్లో ఉన్న హోటళ్లపై విజిలెన్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అనుమతులు లేని గ్యాస్ బండలు వాడడంపై యజమానులకు 6 ఏ కేశ నమోదు చేసి గ్యాస్ బండలను స్వాధీన పరచుకున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమర్షియల్ వ్యాపారాలకు అనుమతులు లేని గ్యాస్ బండలను వాడడం వలన చట్టపకారం చర్యలు తీసుకోవడం చట్ట ప్రకారం సభ్యులు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.సిలిండర్లు స్వాధీనం చేసుకున్న హోటల్లో తాళ్లూరు గ్రామంలో శ్రీ సాయి బాలాజీ రెస్టారెంట్ లో 2 ఇండియన్ అలాగే మురారి గ్రామంలో బాబాయ్ హోటల్ లో రెండు హెచ్ పి సిలిండర్లు మరియు గండేపల్లి గ్రామంలో నేషనల్ హైవే పక్కన శ్రీ లక్ష్మీ హోటల్ లో 5 డొమెస్టిక్ సిలిండర్ మొత్తం తొమ్మిది సిలిండర్లు స్వాధీన పరచుకుని గ్యాస్ ఏజెన్సీకి అప్పగించి వారిపై సిక్స్ ఏ కేసు నమోదు చేయడం జరిగినది. ఈ దాడుల్లో పాల్గొన్న విజిలెన్స్ డిఎస్పి తాతారావు గారు మరియు విజిలెన్స్ తాసిల్దారు గారు కే.విజయ్ కుమార్ , ఎమ్మెస్ ఓ ఎం ఎం కృష్ణ పాల్గొన్నారు .

# ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో “అభివృద్ధి చెందుతున్న సాంకేతికత“ అనే అంశం పై మూడు రోజుల అవగాహన మరియు ప్రాయోగిన శిక్షణా







**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 18**:ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లాలోని గ్రామీణ పాఠశాలల విద్యార్థుల కోసం మార్చి 16 నుండి 18 వతేదీ వరకు మూడు రోజుల “అభివృద్ధి చెందుతున్న సాంకేతికత“ అనే అంశంపై అవగాహన సదస్సు మరియు ప్రాయోగిక శిక్షణ కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించామని కళాశాల చైర్మన్ డావ పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ విజ్ఞాన సాంకేతికశాఖ (డి.ఎస్.టి ) ఆధ్వర్యంలో “ ద్వారా ప్రాయోజితమైనదని, ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన 347 మందివిద్యార్థులు పాల్గొన్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు ఏఐ ), సైబర్ భద్రత, ఇంటర్నెట్ ఆఫ్థింగ్స్ (ఐ ఓ టి ), మొబైల్ అప్లికేషన్లు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పై అవగాహన కల్పించడం మరియు వాటిని సురక్షితంగా, సమర్థవంతంగా ఉపయోగించడం పై శిక్షణ ఇవ్వబడ్డాయని, ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహనకల్పించి, బాధ్యతాయుతంగా సాంకేతికతను వినియోగించేలా మారుస్తాయని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డివ జి. నరేష్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ పాఠశాల దశ నుండే ౼ా× సాధనాలను ఉపయోగించడం, సైబర్ దాడుల నుండి తమను తాము రక్షించుకోవడం, మొబైల్ అప్లికేషన్లను విద్యా ప్రయోజనాల కోసం వినియోగించడం వంటి అంశాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డావ వి. ప్రశాంత్, డి.ఎస్.టి , భారత ప్రభుత్వానికికృతజ్ఞతలు తెలుపుతూ, ఈ కార్యక్రమాన్ని తమ కళాశాలకు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజుల పాటు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకున్నారని, ఇందులో పరిశ్రమ మరియు అకాడమియా నుండి వచ్చిన 10 మంది నిపుణులు ఉపన్యాసాలు ఇవ్వడం, హ్యాండ్స్ - ఆన్సెషన్లు, ప్రాజెక్ట్ ఎక్స్పో మరియు వైద్య శిబిరం నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిందని తెలిపారు.

ఈకార్యక్రమానికి డైరెక్టర్ (మేనేజ్మెంట్) శ్రీ ఎం.వి. హరినాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరెక్టర్-అకడమిక్స్ డా॥ కె. సత్యనారాయణ, డీన్-కెరియర్ డెవలప్మెంట్ డావఇంజినీరింగ్ కళాశాల డావ ఎం. రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డావ వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.




## నేతాజీ స్కూల్ విద్యార్థిని నవోదయకు ఎంపిక




**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 18;**మండలంలోని చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని చొప్పెల్లకు చెందిన చెక్క అనన్య నవోదయ టెస్ట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించినట్లు కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. 2014లో నేతాజీ విద్యాసంస్థలు స్థాపించామని, అప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈ నవోదయ టాలెంట్ టెస్ట్ కి ప్రతి ఏటా ఈ సంస్థ ఎందరో విద్యార్థులను తయారు చేసి పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ 12 ఏళ్లలో ఇప్పటివరకు సుమారు 20 మంది విద్యార్థులు ఈ స్కూల్ నుంచి నవోదయ కు ఎంపికయ్యారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మరొక విశేషం ఏమిటంటే మండలంలో ఈ ఘనత సాధించిన స్కూళ్లలో మా సంస్థ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల సుస్థిర స్థానం కోసం నేతాజీ స్కూల్ ను వెతుక్కుంటూ వస్తున్నారనేది అతిశయోక్తి కాదన్నారు. నేతాజీ విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ స్కూల్లో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులను సైతం ప్రోత్సహిస్తూ దిన దిన ప్రవర్ధమానంగా విద్యార్థుల పురోభివృద్దిని సాధిస్తూ అందరి మన్ననలు పొందుతుందన్నారు. అలాగే విజేతగా నిలిచిన అనన్యను సంస్థ డైరెక్టర్ తుమ్మ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ తుమ్మ లక్ష్మీ అరుణ, ఉపాధ్యాయులు దూలం స్వామి, సుంకర దుర్గ, వెంకట కృష్ణ, తదితరులు అభినందించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## గట్టు పక్కన మంచంపై గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**కాజులూరు, పెన్ పవర్, మార్చి 18:**కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామ పరిధిలో గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన కాజులూరి వెంకట నరసింహ రెడ్డి (లేట్) గారి చేపల చెరువుల వద్ద, ప్రస్తుతం లీజుకు తీసుకుని నిర్వహిస్తున్న చెరువుల గట్టు పక్కన ఉన్న మంచంపై మంగళవారం (మార్చి 17) సుమారు 65 సంవత్సరాల వయస్సు గల తెలియని వ్యక్తి మృతదేహంగా కనిపించాడు. మృతుడి నోరు, కళ్ళు తెరిచి ఉండగా, చామనచాయ వర్ణం కలిగి ఉన్నాడు. నీలం రంగు గళ్ళ లుంగీ, క్రీమ్ రంగు టీషర్ట్ ధరించి ఉన్నాడు. గుర్తింపుకు సహాయపడే విధంగా ఎడమ చేతి దండపై ఒక పుట్టుమచ్చ, కడుపు భాగంలో బొడ్డుకు పక్కన మరో పుట్టుమచ్చ, ఎడమ మోకాలిపై కూడా పుట్టుమచ్చ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై పల్లిపాలెం విఆర్ఓ జుత్తుక రాధాకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపాలెం పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 53/2026గా కేసు నమోదు చేశారు. అసిస్టెంట్ సబ్ఇన్‌స్పెక్టర్ ఎం.డి. జైనులాబుద్దీన్ దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9440796559 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

# రోడ్ ప్రమాదం లో వ్యక్తి మృతి



**అల్లవరం,పెన్ పవర్,మార్చి18:**రోడ్డు ప్రమాదం లో సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొన్న ప్రమాదం లో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన అల్లవరం మండలం గోడి లంకలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదం లో కాశీ నాగరాజు (59)సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారు మృతుడు గోడి గ్రామానికి చెందిన వ్యక్తి ఇతనికి భార్య కుమార్తె ఉన్నారు. ప్రమాదం పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## సూర్యకళా మందిరంలో ఉగాది వేడుకలు

ఉస్థాద్ భగత్ సింగ్ విడుదల సందర్భంగా ఘనంగా నిర్వహణ




**కాకినాడ పెన్ పవర్, మార్చి 18:**స్థానిక సూర్యకళా మందిరంలో జనసేన వీర మహిళలు,నాయకుల ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉస్థాద్ భగత్ సింగ్ చిత్రం విడుదలను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొల్లిశెట్టి సత్య మాట్లాడుతూ “ఈ పరాభవ నామ ఉగాది సందర్భంగా అందరికీ శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందంనెలకొనాలని” ఆకాంక్షించారు. డా. చిట్ల కిరణ్ మాట్లాడుతూ “మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఉస్థాద్ భగత్ సింగ్ చిత్రం విజయవంతం కావాలని” అన్నారు.డా. చిట్ల రజని దీప మాట్లాడుతూ “ఈ ఉగాది నుండి మహిళల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని” తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. అడ్డాల సత్యనారాయణ, దుగ్గన బాబ్జీ, నందమూరి వినోద్, టిక్కు, పెసంగి ఆదినారాయణ,నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు, జనసైనికులు,వీర మహిళలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలు అందించిన అధికారులకు సేవా అవార్డులు



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 18:**పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు ఉగాది సందర్భంగా సేవా పథకం అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. సేవా పథకం అందుకున్న వారిలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న త్రిపురాన ప్రసాదరావు. అమలాపురం సర్కిల్ కార్యాలయంలో ఏఎస్సీగా పనిచేస్తున్న కడలి సత్యనారాయణ. టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న వంగ వీర వెంకట సత్యనారాయణ. ఆర్మీ విభాగంలో పని చేస్తున్న ఉప్పాటి చిన్ని ఉగాది పురస్కారాలను దక్కించుకున్నారు. సేవ పథకాలు పొందిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ రాహుల్ మీనా అభినందించారు.

## ఎంఎస్ఎంఈలకు బ్యాంకర్ల సహకారం అవసరం

వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు : మీరా బండారు






**రావులపాలెం, పెన్ పవర్ మార్చి 18:**ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందేలా బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. బుధవారం రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలహీన వర్గాల వ్యాపారాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. క్రెడిట్ సౌకర్యాలను విస్తరించేందుకు సంయుక్త మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడంలో బ్యాంకర్లు ముందుండాలని, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

## ఉపాధి రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

ఎంపీడీవో ఏ రాజు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 18;**ఉపాధి హామీ పథకం యొక్క ఏడు రికార్డులలో ఇక్కడ అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో ఏ.రాజు ఫీల్డ్ అసిస్టెంట్ కు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన ఫీల్డ్ అసిస్టెంట్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జాబ్ కార్డుల దరఖాస్తు, రిజిస్ట్రేషన్, ఉద్యోగ, పనులు వంటి వాటిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీటిలో కొన్ని ఆన్‌లైన్‌లోను, మరికొన్ని మాన్యువల్‌గా తయారు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు ప్రధాన రికార్డులు ఉపాధి హామీ పథకం కింద గ్రామ పంచాయతీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అందులో ఒకటి జాబ్ కార్డుల దరఖాస్తు,రిజిస్ట్రేషన్, జారీ వివరాలన్నారు. రెండు గ్రామీణ కుటుంబాలకు ఇచ్చిన ఉద్యోగాల వివరాలు అన్నారు. మూడవది పనిచేసిన రోజులు, పని స్థలం వివరాలన్నారు. నాలుగవది పనికి సంబంధించిన మెటీరియల్ ఖర్చులు అన్నారు. ఐదవది కూలీలకు చెల్లించిన వేతనాల వివరాలు అన్నారు. ఆరవది సామాజిక ఆడిట్ కోసం రికార్డులు పారదర్శకంగా ఉండాలన్నారు. ఏడవది వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాల వివరాలు కచ్చితత్వంగా నమోదు చేసుకోవాలి అన్నారు. వృత్తిలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 2024 25 ఏడాదిలో జరిగిన పనులపై ఉపాధి హామీ సామాజిక తనిఖీలో తప్పులు దొర్లినట్లు వెల్లడైందన్నారు. అయినా ఉపాధి హామీ యంత్రాంగంలో మార్పు రాకపోవడాన్ని, కొందరు గైర్హాజరు అవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. తరువాత జరగబోయే రివ్యూ మీటింగ్ కి అన్ని రికార్డులు తయారు చేసి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అరుణకుమారి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనూకాలమ్మతల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి.

-ప్రత్తిపాడు వైసిపి నాయకులు మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,మార్చి 18**:శ్రీ నూకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి నాయకులు, నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.కొత్త అమావాస్య పండుగను పురస్కరించుకొని ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వేంచేసియున్న నూకాలమ్మ అమ్మవారిని మురళీకృష్ణంరాజు దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,3వార్డ్ నెంబర్ కుప్పిన శీను,కోన బాబ్జి,బైరా రాజు,దాడి పుత్రయ్య ,సిద్ద శరణ్య పలువురు ముఖ్య నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పినపళ్ళ లో ఉచిత పశువైద్య శిబిరం





**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 18;**మండలంలోని పినపళ్ళ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆలమూరు వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలమూరు మండలం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ అనిత అధ్యక్షతన ఈ పశు వైద్య శిబిరాన్ని ఆలమూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి దుర్గారావు అధ్వర్యంలో పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగీత శుభాష్,మాజీ ఏఎంసీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, ఎంపిటిసి పెద్దిరెడ్డి పట్టాభి రామయ్య,వైస్ చైర్మన్ కేతా రాంబాబు,కొత్తూరి సాయి, జనసేన నాయకులు కొత్తపల్లి నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రెండు పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించగా మొదటిది నర్శిపూడి గ్రామంలో దిగ్విజయంగా పూర్తి అయ్యిందని, రెండోవది పినపళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసామని ఆమె తెలిపారు. ఈ పశువైద్య శిబిరంలో డాక్టర్ బి సుభాష్ చంద్ర సమక్షంలో 50 మంది పశు పోషకులు తీసుకువచ్చిన 79 పశువులకు వైద్య సేవలను అందజేసారు. వాటిలో 35 పశువులకు ఆరోగ్య గర్బకోశ పరీక్షలు నిర్వహించగా మిగిలిన 34 పశువులకు నట్టల నివారణ నిర్వహించి పశు ఆరోగ్య నిమిత్తం మెరుగైన పోషక విలువలు కలిగిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లును, ప్రతి ఒక్క పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యనమదల రాణి శ్రీనివాస్, నామాల సుబ్బారావు,జంగం రామారావు, మార్కెట్ కార్యదర్శి వి పైడేశ్వరావు పశు వైద్య శాఖా,మార్కెట్ కమిటీ సిబ్బంది, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండపేట నియోజకవర్గం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు.

✷ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు.




**మండపేట. పెన్ పవర్.మార్చ్ 18** :ప్రకృతి పునరుద్ధరణ సంకేతమైన ఉగాది పర్వదినం సందర్భంగా, రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, మండపేట నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ తెలుగు క్రొత్త సంవత్సరం అందరి ఇండ్లలో సంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి నింపాలని ఆయన కోరుకున్నారు. మండపేట ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం ఆనందాలతో మిళితమై ఉండాలని ఆశించారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని తోట త్రిమూర్తులు కోరుకున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగాది శోభాయమానంగా మారి, అందరి హృదయాల్లో కొత్త ఆశలు చిగురించాలని ఆయన ఆకాంక్షించారు. మండపేట ప్రజల ప్రేమ, మద్దతు తనకు ఎప్పుడూ ప్రేరణ అని తోట త్రిమూర్తులు తెలిపారు. ఈ ఉగాది అందరికీ శుభప్రదమైన సంవత్సరంగా నిలవాలని ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగన్ ను కలిసిన మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి.



**మండపేట. పెన్ పవర్.మార్చి 18 :**మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ మండపేట పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి బుధవారం కలిశారు. తాడేపల్లి లోని జగన్ నివాసం లో ఆమె ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె భర్త పతీవాడ రమణ, ఓం జ్యువెలరీ అధినేత కొమ్ము రాంబాబు లతో కలిసి జగన్ తో భేటీ అయ్యారు. మంగళ వారం తో చైర్ పర్సన్ పదవి కాలం ముగిసింది. ఈ నేపథ్యంలో అధినేత జగన్ ను కలవడం ప్రాధాన్యత ను సంతరించుకుంది. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి ఆయన అడిగి తెలుసుకున్నారు. తనకు అవకాశం ఇచ్చినందుకు జగన్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి కంచుకోట గా ఉన్న మండపేట మున్సిపాల్టీ లో తాము పోటీ చేసి గెలుపొందినట్లు వివరించారు. జగన్ వలనే తను చైర్ పర్సన్ అయ్యాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జగన్ వారితో మాట్లాడుతూ పార్టీ అవకాశాలు ఇస్తుందని పేర్కొన్నారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన ను అడ్డుకొని ప్రజల పక్షాన పనిచేయాలని చెప్పారు. తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని జగన్ అన్నారని రాణి స్థానిక మీడియా కు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలయ తప్పవు- సిఐ పి. వీరబాబు



**అమలాపురం/ అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 18:**ఇటీవల మందుగుండ తయారు కేంద్రంలో జరిగిన ప్రమాదంతో పోలుసు అధికారులు మందుగుండు తయారి కేంద్రాలు, గోదామలను తణీకీలు ముమ్మరం చేసారు. దీనిలో భాగంగా

అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్ ఏరియాలో రెండు చోట్ల , పేరూరు గ్రామంలో రెండు చోట్ల ఇల్లీగల్ ఫైర్ క్రాకర్స్ గురించి సమాచారం రావడంతో సిఐ పి. వీరబాబు, ఎస్ఐ శ్రీనివాసు ఆకస్మికంగా తనిఖీలు చేసారు . షాపు యజమానులకు అనుమతి లేకుండా ఫైర్ క్రాకర్స్ ను నిల్వ ఉంచిన ,అమ్మిన అది చట్టరీత్యా నేరం అని వివరించడం జరిగింది. అందుకు విరుద్ధంగా ఏవిధమైన అమ్మకం కొనుగోలు నిల్వ వంటి చర్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఇచ్చిన హామీలే కాదు.

ఇవ్వన్ని హామీలు కూడా అమలు చేసే ఘనత కూటమి ప్రభుత్వనిది.

మండపేటలో దివ్యాంగ శక్తి పథకం ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 18 :**ఎన్నికల ముందు ఇచ్చిన హామీల తో బాటు ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తున్న ఘనత కేవలం కూటమి ప్రభుత్వం కు మాత్రమే దక్కుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు.దివ్యాంగులకు ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం మండపేట పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ దివ్యాంగులతో కలసి ఆర్.టి.సి బస్సులో ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, కేపీ రోడ్ , కలువపువ్వు సెంటర్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్నవారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి త్రీ వీలర్లను అందించామని గుర్తుచేశారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అనంతరం మండపేట మున్సిపాలిటీ వద్ద ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో దివ్యాంగులతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ల భోజనం చేశారు. తొలుత ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ మంగళగిరి బస్టాండ్ లో ప్రారంభించగా అనంతరం ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే లు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు, అధికారులు, మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు, ఎంపిడిఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారానికి ఎంపికైన పసుపులేటి అయ్యప్పస్వామి




**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి18,** ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది పురస్కారానికి ముక్కామల గ్రామానికి చెందిన పసుపులేటి అయ్యప్పస్వామి గరగ నృత్య విభాగంలో ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం విభాగంలోని యూత్ అడ్వాన్స్మెంట్ సాంస్కృతిక శాఖ ఉగాది పురస్కారాలను కళారత్న విభాగంలో 40 మందికి, సాంస్కృతిక విభాగంలో 124 మందికి ఉగాది పురస్కారాలను ప్రకటించింది. విజయవాడలో జరిగే ఉగాది సంబరాల్లో ఈ అవార్డును అయ్యప్పస్వామి అందుకోనున్నారు. కళారత్న పురస్కారాలకు సంబంధించి రూ.50 వేల నగదు, హంస ప్రతిమ బహుకరించి సన్మానించనున్నారు. ఉగాది పురస్కారంగా రూ.10 వేల నగదును, మెమోంటో జారీ చేస్తారు.

## రైతు ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

-వ్యవసాయ శాఖ జె డి ఏ, విజయకుమార్.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్,మార్చి 18**:రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ జె డిఏ, విజయకుమార్ అన్నారు.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు వ్యవసాయ శాఖ అధికారి వారి కార్యాలయంలో ఏఓ జోకా అమృత ఆధ్వర్యంలో వ్యవసాయ,ఉద్యాన సహాయకులకు ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి కె.విజయ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో వల్ల ఈ సంవత్సరం వర్షాలు తక్కువ ఉంటాయని,అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని తెలియజేస్తూ రైతులు ప్రత్యామ్నాయ పంటలు గురించి ఆలోచించాలని సూచించారు. ఈ ఖరీఫ్ పంటకు సంబంధించి ముందుగా నీటిని మే 15 కి విడుదల చేస్తారని తెలియజేశారు..రైతులు ఏప్రిల్,మే నెలల లో పిఎండిఎస్ కిట్స్ విధానం ద్వారా నేల నీటి ఎద్దడికి గురికాకుండా చెయ్యడం ద్వారా కొంత మేర ఉష్ణోగ్రతలు తగ్గించవచ్చునని ఆయన సూచించారు.మరియు రబీ సీజన్ పంట నమోదు చేసుకున్న రైతులు ఈకెవైసీ చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్య క్రమంలో జగ్గంపేట డివిజన్ వ్యవసాయ శాఖ సంచాలకులు ఏ శ్రీనివాస్,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన 'దివ్యాంగ శక్తి' పథకం...

ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు....




**అమలాపురం/ అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 18:**దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా, ఆత్మగౌ రవంతో జీవనాన్ని వెలిబు చ్చేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద దివ్యాంగ శక్తి దివ్యాంగుల ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగి స్తూ సమాజం లో అత్యంత విభిన్న ప్రతిభా వంతులైన, పట్టుద ల కలిగిన దివ్యాంగ సోదర సోదరీమణుల కోసం దివ్యాంగ శక్తిపథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిం దన్నా రు. మహిళలకోసం ఉద్దేశించిన స్త్రీ శక్తి బస్సుల్లో కూడా దివ్యాం గులు ఉచితంగా ప్రయా ణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు.

అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ఈ పథకం దివ్యాంగుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమన్నారు.

ఈ పథకం కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు ఆర్థిక భారం తగ్గించ డం, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ బస్సుల్లో దివ్యాం గులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి రవాణా ఖర్చులు పూర్తిగా తగ్గు తాయన్నారు. విద్య, ఉపా ధి మరియు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే దివ్యాంగులకు రవాణా ఒక అడ్డంకి కాకూడదనే ఉద్దే శంతో ప్రభుత్వం దీనిని రూపొందించిందని మెట్ల రమణబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో స్వేచ్ఛగా తిరగగలిగినప్పుడే నిజ మైన అభివృద్ధి సాధ్యమ వుతుందన్నారు. వైకల్యం శరీరానికే కానీ, వారి సంకల్పానికి కాదని ప్రతి అడుగులో రాష్ట్ర ప్రభు త్వం దివ్యాంగులకు తోడుగా అండగా ఉం టుందన్నారు. దివ్యాంగ శక్తి కార్డులను పొంది, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మనందరం కలిసి అడ్డం కులు లేని, అందరికీ సమాన అవకాశాలు లభించే నవ సమాజాన్ని నిర్మిద్దామన్నారు. దివ్యాంగులతో కలిసి జాయింట్ కలెక్టర్ అధికారులు బస్సులో పయనించారన్నారు. ప్రయాణం ముగిశాక దివ్యాం గుల కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేశారన్నారు. ప్రజా ప్రతిని ధులు అధికారులు దివ్యాం గులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేశారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ఇప్పుడు దివ్యాంగ శక్తి ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పించిం దన్నారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, యాళ్ల దొరబాబు, అధికారి జయలక్ష్మి, నల్లా స్వామి,ఆశెట్టి ఆదిబాబు, తిక్కిరెడ్డి నేతాజీ, చింతా శంకర్ మూర్తి, డిపో మేనేజర్ డివిఎన్ శర్మ, డిటిఓ డి శ్రీనివాస రావు డిఆర్డిఏ పిడి డి రాంబాబు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సాయిరాం కొంకాపల్లి హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# పదవి దిగిపోతూ జేసీ హాట్ కామెంట్స్ !

**హైదరాబాద్ పెన్ పవర్:** తాడిపత్రి మునిసిపాలిటీకి చైర్మన్ గా జేసీ ప్రభాకర్ రెడ్డి 2021లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఆ పదవిలోకి వస్తారు అని ఎవరూ అనుకోలేదు. ఎందుకంటే ఆయన 2014లో తాడిపత్రి ఎమ్మెల్యేగా నెగ్గారు. ఎమ్మెల్యేగా పనిచేసిన వారు చైర్మన్ పదవిని ఎలా చేపడతారు అని అనుకోవచ్చు. కానీ జేసీ ప్రభాకర రెడ్డి రూటే సెపరేట్ కదా. అందుకే ఆయన తానే స్వయంగా పదవిలో ఉంటే తప్ప తాడిపత్రి పొలిటికల్ గా లైన్ లోకి రాదని వేసిన సూపర్ ప్లాన్ ఇది. దాంతో తన స్థాయిని తగ్గించుకుని మరీ చైర్మన్ అయ్యారు. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి గుండె కాయ లాంటి చైర్మన్ పదవిని జేసీ చేపట్టడం వల్లనే టీడీపీ అక్కడ మళ్ళీ పుంజుకుంది. అది 2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బాగా కనిపించింది. జేసీ ప్రభాకర్ రెడ్డి తనయుడు పవన్ రెడ్డి ఎమ్మెల్యే అయిపోయారు.

**దేశంలోనే నంబర్ వన్ :**

దేశంలోనే తాడిపత్రి నంబర్ వన్ అంటూ తన చైర్మన్ పదవి విరమణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జేసీ హాట్ కామెంట్స్ చేశారు. తాను ఒక చైర్మన్ గా కాకుండా తాడిపత్రి మునిసిపాలిటీని తన సొంత ఇల్లుగా చేసుకుని పాలన చేశాను అన్నారు. ఇంట్లో వారి కోసం ఎలా కష్టపడతామో అలాగే తాను మునిసిపాలిటీ అభివృద్ధి కోసం కష్టపడ్డామని అన్నారు. మునిసిపాలిటీ ఆస్తులను అన్నీ రిజిస్ట్రేషన్ చేయించామని అలాగే ఖాళీగా ఉన్న స్థలాలను కబ్జా కానీయ కుండా గూగుల్ మాపింగ్ చేయించామని చెప్పుకొచ్చారు.

**రెండు వేల కోట్ల ఆస్తి :**

ఈ రోజున చూస్తే తాడిపత్రి మునిసిపాలిటీ రెండు వేలకు పైగా కోట్ల ఆస్తులతో ఉంది అంటే దానికి కారణం తన పనితనం అని జేసీ చెప్పారు. వేరే ఎవరు ఉన్నా ఈ విధంగా చేసే వారు కాదని ఆయన అన్నారు. తాను తాడిపత్రిని అభివృద్ధి పథంలోకి తెచ్చాను అని చెప్పారు. అధికారులు సహా ఎవరూ కూడా తన జోరుకు స్పీడ్ కి అసలు మ్యాచ్ కారంటూ జేసీ హాట్ కామెంట్స్ చేశారు.

**బాధ్యత లేదంటూ :**

బాధ్యత గురించి మాట్లాడుతూ జేసీ ప్రభాకరరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలా మందికి బాధ్యత లేకుండా పోతోందని ఎంత సేపూ తమ కుటుంబం తాము అన్నట్లుగానే ఉంటున్నారని జేసీ విమర్శించారు. కానీ తాను అలా కాదని

అందుకే ఆస్తులు తాను మునిసిపాలిటీకి కూడబెట్టాను అన్నారు. మునిసిపాలిటీ ఆస్తులను ఎవరూ ఏమీ చేయకుండా చట్టబద్ధంగా ఏమి చేయాలో అన్నీ చేశాను అన్నారు. అంతటితో ఆగకుండా ఆయన అధికారుల మీద సెటైర్లు వేశారు. కమిషనర్ ని సైతం ఆటపట్టిస్తూ ఆయన బుర్ర గట్టింది అని కామెంట్స్ చేశారు.


**రిటైర్ అయినట్లేనా :**

జేసీ ఎమ్మెల్యే చేశారు, తిరిగి చైర్మన్ చేశారు, ఇపుడు ఆయన ఏమి చేయబోతున్నారు అని అంతా చర్చించుకుంటున్నారు. ఏడున్నర పదుల వయసులో ఉన్న ప్రభాకర్ రెడ్డి తన

వారసుడిగా పవన్ ని ముందు పెట్టారు. తాను చైర్మన్ గా అనాడు చేయడం వెనక కూడా రాజకీయ వ్యూహం ఉంది. ఇపుడు ఏజ్ ఫ్యాక్టర్ వల్ల ఆయన రిటైర్ అవుతారా లేక మరోసారి చైర్మన్ గా పనిచేసేందుకు సిద్ధపడతారా అన్నది పార్టీలో చర్చ సాగుతోంది. పదవీ విరమణ వేళ కూడా ఎక్కడా తన తగ్గకుండా హాట్ కామెంట్స్ చేస్తూ వచ్చిన జేసీ రాజకీయం ఇప్పట్లో ఆగేలా లేదని కూడా అంటున్నారు. మొత్తానికి చూస్తే జేసీ ప్రభాకరరెడ్డి ఒక విలక్షణమైన నాయకుడిగానే చెప్పాల్సి ఉంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# విశాఖకు రింగ్ రోడ్డు...భారీ గిఫ్ట్ !




**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సిటీస్ లో విశాఖ ముందు వరసలో ఉంది. దానికి భౌగోళికమైన పరిస్థితులు కారణం. విశాఖకు అతి పెద్ద తీర ప్రాంతం ఉంది. పచ్చని కొండలు ఉన్నాయి. ప్రకృతి రమణీయత ఉంది. అలాగే రూరల్ అర్బన్ రెండూ కలగలసిన నేపథ్యం ఉంది. సీ పోర్టు ఎయిర్ పోర్టు రైల్వే రోడ్ కనెక్టివిటీ ఉండడంతో ఏపీలో ప్రస్తుతం అతి పెద్ద నగరంగా ఉంది. విశాఖను ఎవరూ విస్మరించలేని విధంగా సిటీ ప్రగతి ఉంది. ఐటీ హబ్ గా పారిశ్రామిక ముఖ్య కేంద్రంగా విశాఖ అవతరిస్తోంది. భోగాపురం ఎయిర్ పోర్టు ఆపరేషన్స్ మొదలైతే కనుక విశాఖ అభివృద్ధి మరింతగా జోరు అందుకుంటుంది అన్న మాట సైతం గట్టిగా వినిపిస్తోంది.

**రింగ్ రోడ్ ప్లాన్ తో :**

విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా రింగ్ రోడ్ కి ప్లాన్ చేస్తున్నారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి రాంబిల్లి నేవల్ ఆల్టర్నేటివ్ ఆపరేషన్ బేస్ వరకూ దాదాపుగా 70 కిలోమీటర్ల మేర ఉన్న ప్రాంతం వరకూ రింగ్ రోడ్ ని నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది అని అంటున్నారు. ఈ రింగ్ రోడ్ పరిధిలోకి భోగాపురం, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం రాంబిల్లి వస్తాయి.

**ట్రాఫిక్ ని కంట్రోల్ చేయాలంటే :**

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి విశాఖ రావాలంటే హెవీ ట్రాఫిక్ ఉంది. దాంతో గంటన్నరకు పైగా సమయం పడుతోంది. దాంతో ఈ ట్రాఫిక్ ని కంట్రోల్ చేయాలంటే రింగ్ రోడ్ అవసరం అని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో కొత్తగా ప్లాన్ చేస్తున్న రింగ్ రోడ్ అంతా రూరల్ రూట్ లో సాగుతుంది. దాంతో ఆయా ప్రాంతాలు అభివృద్ధి పథంలోకి వస్తాయని అంటున్నారు. ఉత్తరాంధ్రా జిల్లాలు సైతం అభివృద్ధి చెందేందుకు ఈ విధంగా అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ రింగ్ రోడ్ ప్రగతికి అతి పెద్ద కీలకమైన మలుపుగా ఉంటుందని కూడా భావిస్తున్నారు.

**రియల్ బూమ్ సైతం :**

ఇక ఈ రింగ్ రోడ్ డిజైన్ చేసిన తీరుని బట్టి చూస్తే రూరల్ సెక్టార్ అంతా మహర్దశను అందుకుంటుందని అంచనా వేస్తున్నారు. అంతే కాదు రానున్న రోజులలో మారు మూలన ఉన్న ప్రాంతాలు సైతం మెయిన్ జంక్షన్లుగా మారుతాయని అంటున్నారు. అలా రియల్ బూమ్ ఊపందుకుంటుంది అని లెక్క వేస్తున్నారు. అదే సమయంలో పారిశ్రామిక అభివృద్ధికి కూడా వీలు కల్పిస్తుందని అంటున్నారు. ఒక విధంగా ట్రాఫిక్ ని కంట్రోల్ చేసే ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ ని డెవలప్ చేయడానికే ఈ రింగ్ రోడ్ పరిమితం కాదని బహుముఖంగా అభివృద్ధికి బాటలు వేస్తుందని భావిస్తున్నారు.

**భోగాపురం టూ రాంబిల్లి :**

భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి రాంబిల్లి దాకా రింగ్ రోడ్ ద్వారా కనెక్టివిటీ ఇవ్వడం వల్ల రాంబిల్లి ప్రాంతంలో ఉన్న రక్షణ కేంద్రాలు అలాగే పారిశ్రామిక సంస్థలకు కూడా ఎయిర్ పోర్టుని అనుసంధానించినట్లు అవుతుందని చెబుతున్నారు. అంతే కాదు ఐటీ ఫార్మా సెక్టార్ తో పాటు పారిశ్రామిక రంగానికి ఈ రింగ్ రోడ్ అతి పెద్ద బూస్ట్ ఇస్తుందని చెబుతున్నారు. అపుడు విశాఖ నగరం వైపు ట్రాఫి తగ్గి రింగ్ రోడ్ మెయిన్ రూట్ అవుతుందని ఆ విధంగా సిటీ మీద ఒత్తిడి తగ్గుతుందని కూడా అంటున్నారు. మొత్తానికి చూస్తే విశాఖకు రింగ్ రోడ్ రూపంలో ఒక భారీ గిఫ్ట్ ని కూటమి ప్రభుత్వం రెడీ చేస్తోంది అని చెబుతున్నారు.

## పుట్టా విషయంలో టీడీపీ అంతర్మధనం...కిం కర్తవ్యం ?

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగుదేశం పార్టీకి అతి పెద్ద రాజకీయ కుదుపుగా ఏలూరు ఎంపీ టీడీపీ యువ నేత పుట్టా మహేష్ వ్యవహారం తయారైంది అని అంటున్నారు. హైదరాబాద్ లో జరిగిన వీకెండ్ పార్టీకి పుట్టా అటెండ్ కావడం ఆ సమయంలో డ్రగ్స్ తీసుకున్నాడని ఆరోపణలు రావడం ఇవన్నీ కూడా టీడీపీకి అతి పెద్ద తలనొప్పిగా మారాయి. ఈ నేపథ్యంలో పుట్టాకి ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాస్ ద్వారా షోకాజ్ నోటీసులు అయితే ఇప్పించారు. కానీ ఏమి చేయాలి అన్నది మాత్రం టీడీపీలో అంతర్మథనం సాగుతోంది అని అంటున్నారు.

**పార్టీని ఇబ్బందులో నెడుతున్నారు:**

పార్టీని ఇబ్బందులో నేతలు కొంతమంది నెడుతున్నారు అని టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టా మహేష్ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు అని ప్రచారం సాగుతోంది. బాబు తిరుపతి జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు అలాగే ఇంచార్జి మంత్రితో మంగళవారం రాత్రి సమావేశం నిర్వహించారు అని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా విషయం చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక బాబు ఈ నేపథ్యంలోనే హాట్ కామెంట్స్ చేశారు అని అంటున్నారు. రాజకీయ నేపథ్యం ఉన్న ఫ్యామిలీ నుంచి వచ్చారని టికెట్ ఇచ్చి అవకాశం కల్పించామని బాబు చెప్పారని అంటున్నారు. కానీ అవకాశాన్ని ఈ విధంగా తీసుకోవడమేంటి అని బాబు ఆవేదన వ్యక్తం చేశారు అంటున్నారు. అసలు అలాంటి పార్టీలకు వెళ్ళాల్సిన అవసరం ఏమొచ్చింది అని బాబు ప్రశ్నించారు అని అంటున్నారు. పార్టీని ఇబ్బందుల పాలు చేసే నేతలను మోయలా అని బాబు ప్రశ్నించారు అని అంటున్నారు. క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపైన గతంలో కఠిన చర్యలు తీసుకున్నామని బాబు చెప్పుకొచ్చారు అంటున్నారు. క్రమశిక్షణతో పాటు విలువలు పాటించకుండా ఎవరు రాజకీయం చేసినా తప్పే అని బాబు అన్నట్లుగా చెబుతున్నారు.

**యాక్షన్ ఉంటుందా :**

బాబు చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే పుట్టా మహేష్ ఎపిసోడ్ లో టీడీపీ కఠినంగా వ్యవహరించే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ఎందుకంటే ఈ ఇష్యూని ఆధారంగా చేసుకుని వైసీపీ రచ్చ చేస్తోంది. నో యాక్షన్ అంటూ జగన్ తాజాగా చంద్రబాబు మీద సెటైర్లు వేశారు. దాంతో పాటు ప్రజలలో కూడా ఈ అంశాలు చర్చకు వస్తే అది ఇబ్బందిగా మారుతుందని అంటున్నారు. అందుకే ఈ ఎపిసోడ్ కి ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పెట్టాలని చూస్తున్నారు అని అంటున్నారు.

**తర్జన భర్జన :**

అయితే పుట్టా మహేష్ కేవలం ఎంపీ మాత్రమే కాదు, ఆయన బీసీ సామాజిక వర్గానికి చెందిన యువ నేత. బిగ్ బిజినెస్ షాట్. అలాగే సీనియర్ మోస్ట్ నేత యనమల రామక్రిష్ణుడికి అల్లుడు, ఇక మైదుకూరు ఎమ్మెల్యేగా ఉన్న పుట్టా సుధాకర్ ఆయనకు తండ్రి. ఇలా బలమైన రాజకీయ సామాజిక నేపథ్యంతో పాటు ఆర్థిక నేపథ్యం కూడా ఉంది.

# షర్మిల షాకింగ్ కామెంట్స్.. బాబాయ్ హత్యకు అసలు కారణం ఇదే..



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడప ఎంపీ టికెట్ విషయంలోనే వివేకా హత్య జరిగిందని షర్మిల ఆరోపించారు. కడప ఎంపీ పదవికి అవినాశ్ రెడ్డి సరైన వ్యక్తి కాదని బాబాయ్ వివేకానందరెడ్డి తనతో స్వయంగా చెప్పారని షర్మిల వివరించారు. బాబాయ్ ఎంత చెప్పినా, అవినాశ్ కే జగన్ టికెట్ ఇచ్చారన్నారు. బాబాయ్ బతికి ఉంటే తనకు ఎప్పటికైనా అడ్డేనని ఎంపీ అవినాశ్ భావించారని షర్మిల వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా షర్మిల విశాఖ జిల్లాలో పర్యటించారు.వివేకా హత్యపై పీసీసీ చీఫ్ షర్మిల తాజాగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. వివేకానందరెడ్డి ఏడో వర్ధంతి రెండు రోజుల క్రితమే ముగిసింది. అయినా ఈ హత్య కేసుపై పెద్దగా పురోగతి లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దర్యాప్తు సంస్థ సరిగా వ్యవహరించలేదని, ఇంకా కొందరి పాత్రపై అనుమానాలను నివృత్తి చేయలేదని వివేకా కుమార్తె వైఎస్ సునీతారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దర్యాప్తు కొనసాగించమని ఆమె చేస్తున్న న్యాయపోరాటం విఫలయత్నమే అవుతోంది. ఈ నేపథ్యంలో వివేకా హత్య కేసుపై షర్మిల మరోసారి నోరు విప్పడం సంచలనంగా మారింది.వివేకా హత్యకు సంబంధించి ఆయన కుమార్తె, తన సోదరి వైఎస్ సునీత చేస్తున్న పోరాటానికి తొలి నుంచి షర్మిల మద్దతు చెబుతున్నారు. ఈ విషయమై పలుమార్లు బహిరంగంగా షర్మిల వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ తోపాటు కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి టార్గెట్ గా షర్మిల తరచూ చేస్తున్న విమర్శలు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. వివేకాను హత్య చేసిన వారిని తాను అన్నా అని పిలిచిన వారే కాపాడుతున్నారని గతంలో షర్మిల ఆరోపించారు. పరోక్షంగా మాజీ సీఎం జగన్మోహనరెడ్డిని టార్గెట్ చేశారని అంటున్నారు.ఇక తాజాగా కడప ఎంపీ అవినాశ్ రెడ్డిని పేరు ప్రస్తావిస్తూ షర్మిల చేసిన విమర్శలు కాకరేపుతున్నాయి. కడప ఎంపీ టికెట్ కోసమే హత్య జరిగిందంటూ షర్మిల వ్యాఖ్యానించడంతో వైసీపీని మాజీ సీఎం జగన్ ను మరోమారు ఈ వ్యవహారంలోకి షర్మిల లాగారాని చెబుతున్నారు. హత్య కేసులో సాక్షులు చనిపోతున్నారని, సునీత ప్రాణాలకు కూడా రక్షణ లేదని ఆమె గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. తన చిన్నాన్న కుమార్తె సునీతారెడ్డి పోరాటానికి మద్దతుగా ఉంటానని, న్యాయం జరిగే వరకు వదిలిపెట్టబోమని అప్పట్లో స్పష్టం చేశారు. అయితే హత్య కేసు దర్యాప్తును ముగించినట్లు సీబీఐ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత సునీత ఆందోళన వ్యక్తం చేయడం, ఇప్పుడు షర్మిల కూడా ఆమెకు బాసటగా నిలుస్తున్నట్లు మాట్లాడటం రాజకీయ ప్రాధాన్యాంశంగా చెబుతున్నారు. నిందితులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలనే ఆలోచనతో షర్మిల ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అనుమానిస్తున్నారు.

# వ్యవసాయిరెడ్డి ....చేరేది ఆ పార్టీలోనా ?





**హైదరాబాద్ పెన్ పవర్:** విజయసాయిరెడ్డి కాస్తా వ్యవసాయిరెడ్డి అయిపోయారు. ఆయన 2025 జనవరి 25న తన ఎంపీ పదవికి వైసీపీకి రాజకీయానికి కూడా కలిపి ఒకేసారి వీడ్కోలు పలికేశారు. ఇప్పటికి పదిహేను నెలలు అయింది. ఈ మధ్యలో విజయసాయిరెడ్డి మీడియా ముందు హాట్ కామెంట్స్ చేస్తూ వచ్చారు తప్పించి రాజకీయంగా అయితే యాక్టివ్ గా లేరు. ఏ పార్టీలో కూడా చేరుతున్నట్లుగా హింట్ ఇచ్చినదీ లేదు. లేటెస్ట్ గా చూస్తే ఆయన వ్యవసాయం చేస్తూ కనిపించారు ఒక సామాన్య రైతుగా మారి సేంద్రియ వ్యవసాయం చేస్తున్న పిక్స్ బయటకు వచ్చాయి.

**డెడ్ లైన్ దగ్గరలో :**

ఇక ఈ మధ్యనే విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను తిరిగి రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా చెప్పారు. తాను జూన్ తరువాత రాజకీయంగా యాక్టివ్ అవుతాను అని కూడా ప్రకటించారు. అయితే ఏ పార్టీ అన్నది మాత్రం సస్పెన్స్ లో పెట్టారు. మరి విజయసాయిరెడ్డి ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారు అన్నది చర్చగా మారింది. ఆయన ఆ మధ్యన మరో మాట అన్నారు. అవసరం అయితే తానే కొత్తగా ఒక ప్రాంతీయ పార్టీ పెడతాను అని. దాంతో ఆయన జూన్ నాటికి తన రాజకీయ భవిష్యత్తు మీద ఏమైనా తేల్చుకుంటారా అన్నది అంతా ఆసక్తిగా చూస్తున్నారు.

**వైసీపీకి దూరంగానే :**

ఇక వైసీపీకి విజయసాయిరెడ్డి దూరంగానే ఉండొచ్చు అని అంటున్నారు. ఆయన ఆ మధ్య ప్రెస్ మీట్ లో వైసీపీ మీద కొంత వ్యతిరేకంగా మాట్లాడారు, దాంతో పాటుగా జగన్ మళ్ళీ సీఎం అయ్యేది కష్టమని కూడా జోస్యం చెప్పారు. ఆ దిశగా వైసీపీలో వ్యూహాలు కూడా ఏవీ అమలు చేయడం లేదని అన్నారు. కూటమి పార్టీలు విడిపోక పోతే వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం కష్టమని కూడా విజయసాయిరెడ్డి విశ్లేషించి చెప్పారు. దాంతో వైసీపీకి సహజంగానే కోపంగా ఉంటుంది. ఇక విజయసాయిరెడ్డి ఈ పరిణామాలు అన్నీ ఆలోచించిన మీదటనే వైసీపీ మీద ఈ తరహా కామెంట్స్ చేసారు అని అంటున్నారు.

**రాజకీయం మారుతుందా :**

ఇక చూస్తే జూన్ నాటికి ఏపీలోనూ దేశంలోనూ రాజకీయం మారుతుందా అన్న చర్చ కూడా సాగుతోంది. దేశంలో ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలకు ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో బీజేపీకి కచ్చితంగా దక్కేది అస్సాం మాత్రమే కనిపిస్తోంది అని అంటున్నారు. అది కాకుండా బీజేపీ అనుకున్నట్లుగా పశ్చిమ బెంగాల్ లో గెలిచి తమిళనాడులో పాగా వేస్తే దేశ రాజకీయం వేరే విధంగా ఉండొచ్చు లేకపోతే ఇంకో విధంగా ఉంటుంది. ఇక బీజేపీ కూడా భవిష్యత్తు ఆలోచనలు చేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. దాంతో జూన్ తరువాత జాతీయ ముఖ చిత్రం మారుతుందని అంటున్నారు. ఇవన్నీ ఆలోచించే విజయసాయిరెడ్డి జూన్ ని డెడ్ లైన్ గా పెట్టారా అన్న చర్చ సాగుతోంది.

**కమలం చెంతనేనా :**

విజయసాయిరెడ్డికి బీజేపీ పెద్దలతో మంచి రిలేషన్స్ ఉన్నాయని చెబుతున్నారు. ఇక రేపటి రోజున బీజేపీ వారికి కూడా కీలక నేతల అవసరం పడవచ్చు అని అంటున్నారు. ఇలా అన్నీ ఆలోచించినపుడు విజయసాయిరెడ్డి బీజేపీలోకి వెళ్ళే చాన్సెస్ ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతానికి ఆయన వ్యవసాయిరెడ్డి ఆ తరువాత రాజకీయ వ్యవసాయం చేస్తారు అన్న మాట గట్టిగా వినిపిస్తోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# 'సర్కే చునారే తేరీ సర్కే' పాట.. క్షమాపణలు చెప్పిన గాయని మంగ్లీ

**పెన్ పవర్ డెస్క్:**'సర్కే చునారే తేరీ సర్కే' పాట వివాదంపై ప్రముఖ గాయని మంగ్లీ స్పందించారు. తాను పాడిన ఈ పాట వివాదాస్పదం కావడంతో ఆమె క్షమాపణలు చెప్పారు. కన్నడ సినిమా 'కేడీ: ది డెవిల్' చిత్రంలోని ఈ పాటకు సంబంధించిన సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. హిందీ పాటపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అసభ్యకర పదాలు ఉండటంపై అందరి నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ పాటను మంగ్లీ పాడారు.ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అన్ని ప్లాట్‌ఫామ్స్ నుంచి ఈ పాటను తొలగించినట్లు తెలిపారు. ఇది అనుకోకుండా జరిగిన పొరపాటు అని, అయినప్పటికీ క్షమాపణలు కోరుతున్నానని సామాజిక దలమాధ్యమ వేదికగా పోస్టు పెట్టారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయాలనే ఉద్దేశం తమకు లేదని తెలిపారు. లిరిక్స్‌లో మార్పులు చేశామని, ఈ పాట త్వరలో విడుదలవుతుందని వెల్లడించారు.

# సన్‌రైజర్స్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్.. వైస్ కెప్టెన్‌గా అభిషేక్ శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) కీలక ప్రకటన చేసింది. రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం పాట్ కమిన్స్ గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో తొలి కొన్ని మ్యాచ్‌లకు వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఫ్రాంచైజీ ప్రకటించింది. యువ సంచలనం అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

"గాయం నుంచి కోలుకుంటున్నందున పాట్ కమిన్స్ కొన్ని మ్యాచ్‌లకు దూరమవుతాడు. అతను తిరిగి వచ్చే వరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా, అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా ఉంటారు" అని సన్‌రైజర్స్ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసింది.

గతేడాది డిసెంబర్ లో వెస్టిండీస్ పర్యటన తర్వాత వెన్ను గాయంతో బాధపడుతున్న కమిన్స్, అప్పటి నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ గాయం కారణంగానే అతను యాషెస్ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లు, 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్ మలి దశలో అతను జట్టుతో చేరే అవకాశం ఉంది.

2025 నుంచి సన్‌రైజర్స్ జట్టులో ఉన్న ఇషాన్ కిషన్, ఇటీవల దేశవాళీ సీజన్‌లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ గెలిచిన జార్ఖండ్ జట్టుకు విజయవంతంగా నాయకత్వం వహించాడు. అయితే, ఐపీఎల్‌లో కెప్టెన్‌గా అతనికి ఇదే తొలిసారి కావడం విశేషం. ఐపీఎల్ 2016 విజేత అయిన సన్‌రైజర్స్ హైదరాబాద్, తమ 2026 సీజన్ ను ఈ నెల 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB)తో జరగనున్న మ్యాచ్‌తో ప్రారంభించనుంది. ఇక, ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజయంలో ఇషాన్, అభిషేక్ ఇద్దరూ కీలక పాత్ర పోషించారు. అయితే, అనుభవంలో 27 ఏళ్ల ఇషాన్ సీనియర్ కావడంతో అతనికి కెప్టెన్సీ దక్కింది. ఇషాన్ ఇప్పటివరకు 119 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడగా, 25 ఏళ్ల అభిషేక్ 77 మ్యాచ్‌లలో ఆడాడు. కమిన్స్ సారథ్యంలో ఎస్ఆర్‌హెచ్ 30 మ్యాచ్‌లు ఆడి 15 విజయాలు సాధించింది. 2024లో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లగా, గత సీజన్‌లో ఆరో స్థానంలో నిలిపాడు.

# హేజిల్‌వుడ్ ఔట్, వెంకటేష్ అయ్యర్‌కు నో ఛాన్స్.. SRH మ్యాచ్‌కు RCB తుది జట్టు ఇదే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్ గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు బరిలోకి దిగబోతుంది. ఈ ఎడిషన్ లో తమ టైటిల్ ని డిఫెన్స్ చేసుకునేందుకు ప్లాన్ చేస్తుంది. మార్చి 28న ప్రారంభం కానున్న తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తలపడనుంది. కాగా గత సీజన్‌లో టైటిల్ సాధించిన జట్టుని ఆర్సీబీ యాజమాన్యం అలాగే కొనసాగించింది. తక్కువ బడ్జెట్‌తో వేలంలో పాల్గొన్నప్పటికీ టీమ్ ని మరింత బలోపేతం చేసేలా పలు నిర్ణయాలు తీసుకుంది. కెప్టెన్‌గా రజత్ పటిదార్ కే మళ్లీ బాధ్యతలు అప్పగించింది. 2025 సీజన్‌లో గాయంతో ఇబ్బంది పడినప్పటికీ ఈసారి మంచి ప్రదర్శన ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఓపెనింగ్‌లో ఫిల్ సాల్ట్-- విరాట్ కోహ్లీ జోడీ మళ్లీ జట్టుని ముందుండి నడిపించనుంది. గత సీజన్‌లో ఈ జోడీ జట్టుకు అద్భుతమైన ప్రదర్శనలతో టీమ్ విజయాల్లో కీలక పాత్ర పోషించింది. నెంబర్-3లో దేవదత్ పడిక్కల్ స్థానం దాదాపు ఫిక్స్ కావడంతో.. వెంకటేష్ అయ్యర్‌కు స్టార్టింగ్ మ్యాచ్‌లో అవకాశం దక్కకపోవచ్చు. ఇక మిడిల్ ఆర్డర్‌లో టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, రోమారియో షెఫర్డ్ కీలక పాత్ర పోషించనున్నారు. అలాగే ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా కూడా జట్టులో కీలకంగా మారనున్నాడు. అలాగే బౌలింగ్ విభాగంలో ఆర్సీబీకి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయంతో పలు మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశం కనిపిస్తుంది. అతని స్థానంలో జాకబ్ డఫీ లేదా నువాన్ తుషారా టీమ్ లోకి వచ్చే ఛాన్స్ ఉంది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పేస్ విభాగాన్ని భువనేశ్వర్ కుమార్ నడిపించనున్నాడు. స్పిన్ విభాగంలో సుయాష్ శర్మ కీలక పాత్ర పోషించే ఛాన్స్ ఉంది. యువ ఆటగాళ్లు మంగేష్ యాదవ్, రసీఖ్ సల్మాన్ దార్ కూడా తుద జట్టులో స్థానం కోసం పోటీ పడుతున్నారు. దీంతో గత సీజన్‌లో విజయాన్ని అందించిన ఓపెనింగ్ కాంబినేషన్‌ను కొనసాగిస్తూ, నాలుగు మార్పులతో ఆర్సీబీ కొత్త సీజన్‌కు రెడీ అయింది. టైటిల్ డిఫెన్స్‌లో ఆర్సీబీ ఎలా రాణిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అంచనా:**

ఆర్సీబీ జట్టు: ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పటిదార్(కెప్టెన్), టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, రోమారియో షెఫర్డ్, కృనాల్ పాండ్యా, జాకబ్ డఫీ, భువనేశ్వర్ కుమార్, సుయాష్ శర్మ.

# టెస్టుల్లో భారత జట్టు వైఫల్యాలు.. గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జాతీయ క్రికెట్ జట్టుకు వైట్‌బాల్ క్రికెట్‌లో గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అద్భుతమైన విజయాలను నమోదు చేసింది. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, 2025, 2026లలో వరుసగా టీ20 వరల్డ్ కప్ ని కైవసం చేసుకుంది. కానీ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం భారత జట్టు ఆశించిన మేర స్థాయిలో ప్రదర్శన చేయడం లేదు. బంగ్లాదేశ్, వెస్టిండీస్‌పై మాత్రమే సిరీస్‌లు గెలిచిన భారత్, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3---0తో వైట్‌వాష్‌కు గురి కావడం, 2024- 25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీను కోల్పోయింది.. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2- 2తో డ్రా చేసుకున్నప్పటికీ.. దక్షిణాఫ్రికాతో 2- 0 తేడాతో పరాజయం పాలైంది.టెస్టుల్లో భారత జట్టు ప్రదర్శనపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందిస్తూ.. జట్టు ప్రస్తుతం ట్రాన్సిషన్ దశలో ఉందని పేర్కొన్నారు. న్యూజిలాండ్ సిరీస్ ఆడిన జట్టు, దక్షిణాఫ్రికా సిరీస్ ఆడిన టీమ్ పూర్తిగా భిన్నం.. ఈ రెండు సిరీస్‌లను ఒకేలా చూడటం సరికాదు.. జట్టు ఫలితాల బాధ్యత నాదే.. విమర్శలు స్వాగతిస్తాను.. కానీ జట్టు మార్పు దశలో ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు. అలాగే ఇంగ్లాండ్‌లో భారత్ సాధించిన విజయాలను కూడా గుర్తు చేశారు. కాబట్టి ఒక్క సిరీస్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం తగదని గంభీర్ సూచించారు. న్యూజిలాండ్ సిరీస్ సమయంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో ఉన్నారు.. వీరిద్దరూ 2025 మేలో టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో రోహిత్ ఫామ్‌లో లేకపోవడంతో చివరి టెస్ట్‌కు తానే తప్పుకున్నాడు.. అనంతరం టెస్ట్ జట్టుకు కొత్త నాయకత్వాన్ని ఎంపిక చేసిన సెలక్షన్ కమిటీ, శుభ్‌మన్ గిల్ ని కెప్టెన్‌గా, రిషభ్ పంత్ ని వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. గిల్ నాయకత్వంలో ఇంగ్లాండ్‌లో జట్టు మెరుగైన ప్రదర్శన కనబర్చినప్పటికీ, స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో ఘరంగా ఓడిపోయింది.

# అత్యంత ధనవంతుల జాబితాలో సౌత్ లేడీ స్టార్స్.. హైయెస్ట్ ఎవరంటే?

సినీ ఇండ్రస్ట్రీ లో కథానాయికలు కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, బాక్సాఫీస్ వద్ద తమకంటూ ఒక ప్రత్యేక మార్కెట్‌ను సృష్టించుకున్నారు. సంపాదనలో కూడా హీరోలకు గట్టి పోటీనిస్తూ భారీ ఆస్తులను కూడబెడుతున్నారు. నయనతార నుంచి సమంత వరకు, రష్మిక మందన్న నుంచి త్రిష వరకు టాప్-7 ధనవంతులైన నటీమణుల జాబితా ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మార్చి 2026 నాటి అంచనాల ప్రకారం వీరి నికర ఆస్తుల విలువ ఎంత వుందో తెలిస్తే ఆశ్చర్యపోతారు. మరి ఆ వివరాలు చూద్దాం..

**అగ్రస్థానంలో లేడీ సూపర్ స్టార్ నయనతార:**

సౌత్ ఇండియాలోనే అత్యంత ధనవంతురాలైన నటిగా నయనతార మొదటి స్థానంలో నిలిచారు. 41 ఏళ్ల ఈ 'లేడీ సూపర్ స్టార్' నికర ఆస్తి విలువ ప్రస్తుతం రూ. 200 కోట్లకు పైగానే ఉన్నట్లు సమాచారం. ఇక ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్టులో చోటు దక్కించుకున్న ఏకైక సౌత్ నటిగా ఆమె రికార్డు సృష్టించారు. ఆమె తర్వాత 'బాహుబలి' ఫేమ్ అనుష్క శెట్టి రూ. 135 కోట్లతో రెండో స్థానంలో ఉన్నారు. స్వీటీ ఒక్కో సినిమాకు రూ. 5 నుంచి 7 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటూ తన హవా కొనసాగిస్తోంది.

**తమన్నా, సమంతల మధ్య గట్టి పోటీ:**



ఇక మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా, స్టార్ బ్యూటీ సమంత రూత్ ప్రభు ఇద్దరూ దాదాపు సమానమైన ఆస్తులతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. తమన్నా నికర ఆస్తి రూ. 110-120 కోట్లు ఉండగా, ఆమె ఒక్కో సినిమాకు రూ. 4 నుంచి 5 కోట్లు వసూలు చేస్తోంది. ఇక సమంత కూడా రూ. 110-120 కోట్ల ఆస్తులతో ఆమెకు గట్టి పోటీనిస్తోంది. సమంత క్రేజ్‌ను బట్టి ఒక్కో ప్రాజెక్టుకు రూ. 3 నుంచి 8 కోట్ల వరకు తీసుకుంటోంది. వీరిద్దరూ సినిమాలతో పాటు బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నారు.


**సీనియర్ భామల సత్తా.. త్రిష, కాజల్:**

ఇక రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న త్రిష కృష్ణన్, కాజల్ అగర్వాల్ కూడా ఈ జాబితాలో టాప్ లో ఉన్నారు. త్రిష ఆస్తుల విలువ రూ. 85 నుంచి 100 కోట్ల మధ్య ఉండవచ్చని అంచనా. ఇక 40 ఏళ్ల కాజల్ అగర్వాల్ కూడా తన టోటల్ కెరీర్‌లో రూ. 85 కోట్ల వరకు ఆస్తులను కూడబెట్టుకున్నారు. అప్పట్లో 'మగధీర' వంటి సినిమాలతో టాప్ రేంజ్‌కు వెళ్లిన కాజల్, పెళ్లయ్యాక కూడా మంచి ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ తన ఆర్థిక స్థితిని పటిష్టంగా ఉంచుకున్నారు.

**నేషనల్ క్రష్ రష్మిక దూకుడు:**

ప్రస్తుతం పాన్-ఇండియా లెవల్లో ఫుల్ డిమాండ్ ఉన్న నటి రష్మిక మందన్న. కేవలం 29 ఏళ్ల వయసులోనే ఆమె రూ. 66 కోట్ల ఆస్తులను సంపాదించారు. 'పుష్ప 2' కోసం రూ. 10 కోట్లు, సల్మాన్ ఖాన్ 'సికిందర్' కోసం ఏకంగా రూ. 13 కోట్లు తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల వివాహం చేసుకున్న రష్మిక, ఈ జాబితాలో అందరికంటే చిన్న వయసులోనే కోట్లకు పడగలెత్తిన నటిగా నిలిచింది.

భవిష్యత్తులో ఆమె ఆస్తుల విలువ ఇంకా పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.సౌత్ లేడీ స్టార్స్ తమ కష్టంతో మరియు టాలెంట్‌తో ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా అభినందనీయం. కేవలం సినిమాలే కాకుండా వ్యాపార రంగంలో కూడా పెట్టుబడులు పెడుతూ తమ ఆర్థిక భవిష్యత్తును ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ జాబితా చూస్తుంటే దక్షిణాది నటీమణుల స్టార్ పవర్ బాలీవుడ్ భామలకు ఏమాత్రం తీసిపోదని అర్థమవుతోంది.



శ్రీముఖి యొక్క బోల్డ్ మ్యాడ్‌నెస్: "మేడ్ ఫర్ ఈచ్ అదర్" వైబ్స్



ప్రతిభా రంతా యొక్క రాయల్ ప్రకాశం: జాతి సంపద

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965